జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 06 మార్చి 2026 | సంపుటి: 18 | సంచిక: 360 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్ర: మాసము , ఫల్గుణం, తిథి: తృతీయ - 17:56:15 వరకు నక్షత్రంహస్త - 09:30:33 వరకు కరణంవిష్టి - 17:56:15 వరకు, బవ - 30:34:05 వరకు పక్షంకృష్ణ యోగంగణ్డ - 07:04:38 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

సుంకాలను తిరిగి చెల్లించాల్సిందే

అమెరికన్ ట్రేడ్ కోర్టు తీర్పు

వాషింగ్టన్,మార్చి5(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. దిగుమతులపై విధించిన సుంకాలను తిరిగి చెల్లించాల్సిందేనని ట్రేడ్ కోర్టు మిగతా1 2లో..

## బెంగాల్ గవర్నర్ ఆనందబోస్ రాజీనామా

రాజకీయ ఒత్తిళ్లు కారణమై ఉండొచ్చన్న మమత

కోల్‌కతా,మార్చి5(ప్రజాజ్యోతి): పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర గవర్నర్ సీవీ ఆనంద బోస్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని మిగతా 2లో..

# తగ్గేదే లేదంటున్న ఇరాన్

- ఇజ్రాయెల్, అమెరికాలకు ధీటుగా జవాబు
- మిస్సైళ్లు, డ్రోన్‌లతో విరుచుకు పడుతున్న ఇరాన్
- చైనా సహకారంతోనే.. అంతర్జాతీయ కథనాలు
- ఇరాన్ యుద్ధనౌకపై దాడి దారుణం
- తీవ్రంగా ఖండించిన ఇరాన్ మంత్రి
- బదులు తీర్చుకుంటామని హెచ్చరిక



టెహ్రాన్,మార్చి5(ప్రజాజ్యోతి): ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. దాడుల్లో ఎక్కడా తగ్గడం లేదు. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్య ప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న విధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, మిగతా 2లో..



నేటి నుంచి 99 రోజుల

# ప్రజాపాలన

ప్రత్యేక లోగో ఆవిష్కరించిన ప్రభుత్వం

హైదరాబాద్,మార్చి5(ప్రజాజ్యోతి): 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోగోను ప్రభుత్వం ఆవిష్కరించింది. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగనున్నారు. మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లకు ఇటీవలే సిఎం నిర్దేశం మిగతా 2లో..

## ఘనంగా భట్టి తనయుడి వివాహం

సిఎం రేవంత్, తదితర ప్రముఖుల హాజరు

హైదరాబాద్,మార్చి5(ప్రజాజ్యోతి): ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహం వైభవంగా జరిగింది. శంషాబాద్ లో జరిగిన వివాహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారిని అభినందించారు. గవర్నర్ విజ్ణుదేవ్ వర్మ, నటుడు చిరంజీవి తదితర ప్రముఖులు కూడా వివాహ వేడుకకు హాజరయ్యారు. పలువురు మంత్రులు, మాజీమంత్రులు కూడా హాజరయ్యారు. బీఆర్ఎస్ మిగతా 2లో..

## అమెరికా మరో దుస్సాహసం

అణు వార్‌హెడ్ క్షిపణి పరీక్ష

వాషింగ్టన్,మార్చి5(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నడుమ అమెరికా భారీ అణు సామర్థ్యం గల క్షిపణి పరీక్ష నిర్వహించడం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అమెరికా సైన్యం కాలిఫోర్నియా తీరంలో ఉన్న వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి శక్తిమంతమైన మిగతా 12లో..



## ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు మోడీ ఫోన్

- యుద్ధంపై దౌత్యానికి మాక్రాన్‌కు పిలుపు
- ఇరాన్ యుద్ధంతో చిక్కుకున్న భారతీయలు
- గల్ఫ్‌లో 23 వేల మంది చిక్కుకున్నట్లు కథనాలు

న్యూఢిల్లీ,మార్చి5(ప్రజాజ్యోతి): మధ్యప్రాచ్యం సంక్షోభం వేళ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌కు ప్రధాని మోడీ ఫోన్ చేశారు. యుద్ధం విషయంలో దౌత్యానికి మోడీ పిలుపునిచ్చారు. ఈ మేరకు మిగతా 12లో..

## ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

కడియం విచారణ పూర్తి.. దానం విచారణ 7కు వాయిదా

హైదరాబాద్,మార్చి5(ప్రజాజ్యోతి): పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. గురువారం కడియం శ్రీహరిని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. కొన్ని గంటలపాటు సాగిన ఈ విచారణ మిగతా 2లో..







# నితీశ్ కుమార్ సంచలన నిర్ణయం

- రాజ్యసభకు వెళ్లనున్నట్లు ప్రకటన
- బీహార్‌తో అనుబంధం కొనసాగుతుందని వెల్లడి
- బిజెపికి దక్కనున్న కొత్త ముఖ్యమంత్రి పదవి
- రాజ్యసభకు నితీశ్ కుమార్ నామినేషన్
- హాజరైన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా

పాట్నా,మార్చి5(ప్రజాజ్యోతి): జేడీయూ అధ్యక్షుడు, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్లనున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా 'ఎక్స్' వేదికగా ధృవీకరించారు. దీంతో ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్టు సంకేతాలు వస్తున్నాయి. ఇప్పటివరకు తాను మూడు సభల్లో సభ్యుడిగా ఉన్నానని, రాజ్యసభ సభ్యుడిగానూ సేవలందించి 'నాలుగు సభల క్లబ్'లో చేరాలని మిగతా 12లో..

## ముగిసిన రాజ్యసభ నామినేషన్లు

కాంగ్రెస్ నుంచి ఇద్దరు, ఒక ఇండిపెండెంట్ పోటీ

హైదరాబాద్, మార్చి5(ప్రజాజ్యోతి): రాజ్యసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం మిగతా 12లో..

## రాజ్యసభ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి

చివరి రోజు కావడంతో ఇద్దరూ నామినేషన్ల దాఖలు

సిఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేల రాకతో కోలాహలం

హైదరాబాద్,మార్చి5(ప్రజాజ్యోతి): తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌తో పాలు పలువురు మంత్రులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పెద్ద ఎత్తున అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. తెలంగాణ తరఫున రాజ్యసభకు రెండోసారి వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నట్లు అభిషేక్ సింఘ్వీ తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, మిగతా 12లో..

## కాళేశ్వరం కమిషన్ ఏర్పాటులో దురుద్దేశ్యం లేదు

హైకోర్టుకు వివరించిన తెలంగాణ ప్రభుత్వం

అవతకవకలు, డబ్బు దుర్వినియోగంపైనే దృష్టి

తదుపరి విచారణ 12కు వాయిదా వేసిన కోర్టు

హైదరాబాద్,మార్చి5(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ ఏర్పాటు వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని రాష్ట్ర మిగతా 2లో..

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

- మురుగు శుద్ధి కేంద్రాలపై అశ్రద్ధ
- కాంగ్రెస్‌ది విధ్వంస పాలన
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మూసీని పరిశీలించిన కేటీఆర్ బృందం



హైదరాబాద్,మార్చి5(ప్రజాజ్యోతి): మూసీ పేరుతో దోచుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. మిగతా 12లో..



## 2027 కల్లా నాంపల్లి స్టేషన్ ఆధునీకరణ

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మార్చి5(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నాంపల్లి రైల్వే స్టేషన్‌ను 2027 చివరికల్లా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఎయిర్‌పోర్ట్ తరహాలో ఆధునిక హంగుల్నీ కల్పిస్తామని వెల్లడించారు. నాంపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులపై అధికారులతో ఆయన సమీక్షించారు. తొలి దశలో రూ.327 కోట్లతో మిగతా 2లో..

## ఎసిబికి చిక్కిన జీహెచ్ఎంసీ ఉద్యోగి

లంచం తీసుకుంటుండగా పట్టివేత

హైదరాబాద్,మార్చి5(ప్రజాజ్యోతి): జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో అకౌంట్ సెక్షన్ విభాగంలో ఎగ్జామినర్‌గా పనిచేస్తున్న సూర్య వంశీ సంతోష్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సిటీ రేంజ్ 2 ఏసీబీ మిగతా 2లో..

# సంపాదకీయం

## ప్రజలను ముంచే.. మూసీ అభివృద్ధి తగదు !

అభివృద్ధి పేరిట అరాచకాలు, దాని వెనక సంపాదన లక్ష్యాలు..తప్ప ప్రజల పక్షాన ఆలోచించే ప్రభుత్వాలు కానరావడం లేదు. ప్రజలకు ఏం చేస్తే బాగుపడతారన్న ఆలోచనలు చేయడం లేదు., తాయిలాలతో ఓట్లు దండుకుని పాలన చేసే రోజులు పోవాలి. స్వాతంత్ర్యం లభించి 79 ఏళు పూర్తి కావస్తున్న వేళ .. ఇంకా పేదరికం తాండవించ డానికి పాలకుల దూరదృష్టి, చిత్తశుద్ధి లోపమే ప్రధాన కారణం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వస్తున్న డబ్బును సమర్థంగా నిర్వహించడం లేదు. నేటికీ కిలో రూపాయి బియ్యం అందించడం ప్రజలను అవమాన పర్చడమే. పేదరికం పేరుతో నాలుగు రాళ్లు విదిలించి తమ పబ్బం గడుపుకోవడం, దాని వెనక ఉన్న అధికారదాహం గుర్తించాలి. పథకం ఏదైనా ప్రజలను మభ్య పెట్టడం ఒకటయితే..అధికారం అంటిపెట్టు కోవడం దాని లక్ష్యంగా మారింది. అన్నింటికి మించి తెలంగాణ రావాలని, కావాలని కొట్లాడిన ప్రజలంతా దగాపడ్డారు. మోసపోయారు. కానీ తెలంగాణ పేరుతో తీపికబుర్లు చెప్పిన వారంతా అందలం ఎక్కారు. కెసిఆర్ కుటుంబం ఇందులో ముందున్నది. లక్షల కోట్ల అప్పు మన నెత్తిన పెట్టి, అధికారం పోయినా తామే అభివృద్ధి చేశామని నంగనాచి కబుర్లు చెబుతోంది. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల పేరుతో ఊర్లు ఖాళీ చేయించారు. భూములు గుంజుకున్నారు. వారిని రోడ్డు పడేశారు. ఊళ్లకు ఊళ్లు మాయమయ్యాయి. ఆ ప్రాజెక్టుల్లో మా ఊరు ఉందని చూసుకుని మురిసేలా ..వారి జీవితాలను మాత్రం బాగు చేయాలేదు. ఏనాడు కూడా ఆ ప్రజల గురించి కెసిఆర్ ఆలోచించలేదు. ఫార్మాసిటీ పేరుతో కూడా అలాగే భూములను లాగేసుకున్నారు. ఇక కెసిఆర్‌ను తిట్టి, ఆయన తెలంగాణను అడ్డంగా దోచుకున్నాడని చెప్పి, ప్రజల మద్దతు పొంది అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి చేస్తున్నదేమిటి? ఆయన కూడా అదే దారిలో పాలన సాగిస్తున్నాడు. అన్నీ మంచే చేస్తున్నానని చెప్పే ప్రచార క్రమంలో ప్రజలను విస్మరిస్తున్నారు. ప్రజలను విస్మరించి, వారిని గోసపెట్టి చేపట్టే పనులతో ఏం బావరుకుందామని అనుకుంటున్నారో చెప్పాలి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో కానీ, మూసీ నుంచి మురికిని తరిమి వేయడంలో కానీ ప్రజలకు అభ్యంతరం ఉండదు. ఎక్కడో సర్దార్ సరోవర్ ప్రాజెక్టులో అత్యంత ఎత్తయిన పటేల్ విగ్రహాన్ని కట్టారని, హైదరాబాద్‌లో అంతకు మించి గాంధీ విగ్రహం కట్టడం లక్ష్యంగా చేస్తున్న ప్రయత్నంలో ఆంతర్యం బోధపడనిది కాదు. మూసీ అభివృద్ధి వరకు బాగానే ఉంది. కానీ భారీ విగ్రహాలతో సాధించేదేముంది. గాంధీకి భారీ విగ్రహం లేకుంటే ఆ మహాత్ముడికి వచ్చే నష్టం ఏమీ లేదు. కానీ ఈ విగ్రహం పేరుతో, మూసీ ప్రక్షాళన పేరుతో వేలాదిమంది ప్రజలను నిరాశ్రయులను చేయాలన్న కుటిల యత్నాలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందే. మూసీ పరివాహక ప్రాంతంలో తరలించా లనుకుంటున్న ప్రజలకు ముందుగా ఎక్కడ ఇళ్లు నిర్మిస్తారో చెప్పండి. ఉన్న భూములను వేలం వేస్తూ పోతున్న రేవంత్ ప్రభుత్వం ఈ పేదలకు ఎక్కడ భూములు ఇస్తుందో ముందు చెప్పాలి. హైదరాబాద్ నగర అభివృద్ధిలో భాగంగా పేరుతో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న మూసీ నది అభివృద్ధి ప్రణాళిక కారణంగా ఎన్నివేల కుటుంటంబాలు రోడ్డున పడతాయో చెప్పాలి. ఖమ్మం జిల్లాలో రాత్రికి రాత్రి భూదాన్ భూముల పేరుతో ప్రజలను రోడ్డున పడేశారు. ఉన్న జాగాల్లోనే వారిని ఎందుకు ఉండనీయడం లేదు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని చెప్పడం దగా చేయడం తప్ప మరోటి కాదు. ఉన్న భూములను అమ్ముకోవడం, ఉన్నావారిని ఖాళీ చేయించడం ద్వారా తెలంగాణ ప్రజలను రాచి రంపాన పెడుతున్న ఈ ప్రభుత్వ చర్యలను ప్రజలు నిలదీయాల్సిందే. నగరంలో మూసీ ప్రక్షాళన పేరుతో గాంధీ సరోవర్ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా ప్రచారం చేస్తున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి, రివర్ ఫ్రంట్‌గా తీర్చిదిద్ది, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వం సంకల్పం మంచిదే అయితే ప్రజలు కూడా స్వాగతిస్తారు. కానీ అభివృద్ధి పేరుతో వారి గూడును చెదరగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. నిజంగానే వారిని ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం చేస్తే ప్రణాళిక గొప్పగా ముందుకు సాగుతుంది. మూసీ అభివృద్ధి మంచి సంకల్పమే అయితే ఖాళీ చేయించే వారికి భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు, ఫ్లాట్‌కు ఫ్లాట్ ఎక్కడ ఇస్తారో ముందుగా ప్రకటించాలి. అక్కడ కాలనీలు అన్ని వసతులతో నిర్మించాలి. మీరు ఇవ్వాలను కుంటున్న పిచ్చుక గూడు ఇందిరమ్మ ఇళ్లతో ప్రజలను మభ్య పెట్టరాదు. మూసీ నదిని శుద్ధి చేయాల్సిందే. ఈకంపును దూరం చేయాల్సిందే. పర్యావరణ పునరుద్ధరణ జరగల్సిందే. వరద నియంత్రణ చేయల్సిందే. పర్యాటకాభివృద్ధి కూడా రావాల్సిందే. ఇవన్నీ నగర ప్రజలు కోరుకుంటున్నవే. మీరు చేస్తానంటే వద్దని అనడం లేదు. కానీ ప్రజలను ఏమార్చి వారిని తరిమి కొట్టి ఇదంతా చేయడం ద్వారా వచ్చే ప్రయోజనాలను పొందాలన్న యత్నం మాత్రం సరికాదు. గత కొన్ని దశాబ్దాలుగా మూసీ కాలుష్యానికి గురైందన్నది కళ్లకు కనిపిస్తున్న నిజం. ప్రభుత్వం ప్రకటిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి కేవలం కార్పోరేట్ ప్రయోజనాలకే అన్న అపోహ ఉంది. అయితే మూసీ వెంట ఉన్న ప్రజల నివాస హక్కులు, జీవనోపాధి, భద్రత గాలికి వదిలేసి ముందుకు సాగాలన్న నిరంకుశ విధానమే సరికాదు. దీనినే ప్రతి ఒక్కరు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల గూడును, ఇంటితో వారికున్న అనుబంధాన్ని నిరంకుశంగా తొలగిస్తామంటే కుదరదు. హైదరాబాద్ నగరంలో మొత్తం 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని శుభ్రపరిచి పునరుద్ధరించాలన్న సంకల్పాన్ని అక్కడ నివసిస్తున్న ప్రజలు కూడా స్వాగతించేలా కార్యాచరణ ఉండాలి. వారిని కూడా ఈ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి. ఇక్కడ నివసిస్తున్న వారిని తరలిస్తే..మూసీ కంపు నుంచి బయట పడ్డామన్న భావన ప్రజల్లో రావాలి. అంతకన్నా మంచి ప్రాంతంలో వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఆకర్షణీయమైన మూసీ ప్రాజెక్టులో ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా కాపాడే ప్రణాళిక ఉండాలి. పునరావాసం అన్నది మూసీ ప్రక్షాళనకు మించిన ప్రాజెక్టులా ఉండాలి. ఇక్కడినుంచి తరలించిన వారు నివసించే ప్రాంతం మరో ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా మారాలి. ఒక నివాసాన్ని కూల్చడం సులభం. కానీ ఒక సమాజాన్ని మళ్లీ నిర్మించడం కష్టసాధ్యం. పునరావాసం అంటే కేవలం కొత్త ఇల్లు కట్టివ్వడం కాదు. అదే పరిసరాల్లో ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించడం కూడా అంతే అవసరం. లేకపోతే ప్రజలు మానసికంగా కృంగి కృశించి పోతారు. గతంలో జరిగిన అనుభవాల దృష్ట్యా మూసీ పరివాహకంలో ప్రజలను తరలించే ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. వారికి ఉత్తేజాన్ని కలిగించేలా ఉండాలి. ఈ ప్రాజెక్టులో భాగమైనందుకు వారంతా ఆనందించేలా ఉండాలి. అంతేకానీ రోడ్డున పడేసే కార్యక్రమం కారాదు. అప్పుడు కెసిఆర్ పాలనకు, రేవంత్ పాలనకు తేడాలేదన్న భావన కలుగుతుంది. ఆ ఒక్కటి చాలు చితి పెట్టడానికి అని గుర్తించాలి.

## 2027 కల్లా నాంపల్లి స్టేషన్ ఆధునీకరణ

మొదటిపేజీ తరువాయి..

అభివృద్ధి పనులు చేపట్టామని, దశల వారీగా స్టేషన్ రూపు రేఖలే మారుస్తామని స్పష్టం చేశారు. నాంపల్లి రైల్వేస్టేషన్ నుంచి మెట్రో స్టేషన్‌కు స్కై వాక్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే సికింద్రాబాద్ ఆధునీకరణ పనులు జోరుగా సాగుతున్నాయని అన్నారు. అలాగే చర్లపల్లిని అత్యాధునకంగా తయారు చేశామని అన్నారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులు సాగుతున్నాయని అన్నారు.

## ఘనంగా భట్టి తనయుడి వివాహం

మొదటిపేజీ తరువాయి..

వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కూడా సూర్య విక్రమాదిత్య వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. బంధుమిత్రుల సమక్షంలో భారీ జనసందోహం మధ్య వీరి వివాహం ఘనంగా జరిగింది.



## కాళేశ్వరం కమిషన్ ఏర్పాటులో దురుద్దేశ్యం లేదు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి హైకోర్టుకు స్పష్టం చేశారు. ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైందని తెలిపారు. ఎవరినో టార్గెట్ చేసేందుకు జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ ఏర్పాటు చేయలేదని హైకోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. గురువారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ ఏర్పాటు.. అందించిన నివేది కపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఏజీ, పిటిషనర్ తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని స్పష్టం చేశారు. కాళేశ్వరం నిర్మాణంలో అధికార దుర్వినియోగం జరిగిందని హైకోర్టుకు ఏజీ వెల్లడించారు. ఇక పిటిషనర్ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. పలువురిపై కమిషన్ తప్పుడు అభియో గాలు నమోదు చేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో బిజినెస్ రూల్స్ ఎక్కడా ఉల్లంఘించ లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టినట్లు పిటిషనర్ తరుపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేసీఆర్‌ను సాక్షిగా పిలిచి దోషిగా ఆరోపణలు చేయడం సరికాదంటూ న్యాయవాది తన వాదనలు వినిపించారు. తప్పుడు విధానంలో కమిషన్ నోటీసులు ఇచ్చిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ స్థల మార్పిడి, ప్రాజెక్ట్ ఖర్చు అంచనాతోపాటు నిర్మాణ సంస్థలకు ఇవ్వడంలో ఎవరు లబ్ది పొందలేదన్నారు. ఈ కాళేశ్వరం కమిషన్ నివేదిక చెల్లదని.. దీనిపై స్టే ఇవ్వాలని హైకోర్టును పిటిషనర్ న్యాయవాది కోరారు.

## ఎసిబికి చిక్కిన జీహెచ్ఎంసీ ఉద్యోగి

మొదటిపేజీ తరువాయి..

అధికారులు కార్యాలయంపై మెరుపు దాడి చేసి రూ.35 వేలు లంచం తీసుకున్న ఎగ్జామినర్‌ను పట్టుకున్నారు.రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతులను ఉన్నతాధికారులకు పంపాలని కోరగా అందుకు రూ.40 వేలు డిమాండ్ చేసి రూ.35వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి ఎగ్జామినర్‌ను పట్టుకుని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరుచగా జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

## తగ్గేదే లేదంటున్న ఇరాన్

మొదటిపేజీ తరువాయి..

డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు. అయితే.. దశాబ్దాలుగా ఆ దేశం ఎంతో కృషిచేసి ఇంత భారీఎత్తున ఆయుధ సామగ్రిని నిర్మించుకుంది. మరి ఆ దేశం ఆయుధగారాన్ని పెంచుకోవడంలో చైనా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా స్పష్టమవుతోంది. ఆ మీడియా నివేదికల ప్రకారం.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ముందే ఇరాన్‌కు చైనా ఆయుధాలను సరఫరా చేసినట్టు తెలుస్తోంది. వీటిలో ఆయుధాల్లో షాహిద్ క్లాస్ కామికేజ్ డ్రోన్ల నుంచి ఫత్తాహ్ క్లాస్ హైపర్‌సోనిక్ మిసైల్స్ వరకు ఇరాన్ భద్రతా వ్యూహంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి.

సుదూర ప్రాంతాల నుంచి శత్రు దేశాలపై దాడిచేయగల సామర్థ్యాన్ని ఇవి కలిగి ఉంటాయి. అయితే.. ఇరాన్ ఈ ఆయుధాలను అభివృద్ధి చేసుకోవడంలో చైనా పాత్ర ఎంతమేర ఉందనేదానిపై స్పష్టత లేదు. ఇక.. గత శుక్రవారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలు దాడిచేసి.. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమార్చిన సంగతి తెలిసిందే. ఆ ఘటన తర్వాత ఇరాన్‌కు ప్రమాదకర ఆయుధాలను, అదనపు రక్షణ ఎలా పొందాలో చైనా వివరించిందని మధ్యప్రాచ్యంలోని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఇదిలా ఉండగా.. చైనా తయారుచేసిన సీఎం 302 యాంటీ షిప్ క్షిపణుల కొనుగోలుపై ఇరాన్–చైనా ఒప్పందం చేసుకోవాలనుకున్నట్టు రాయిటర్స్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఇరాన్ ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఆయుధాలలో ఎక్కువ భాగం ఆ దేశంలోనే ఉత్పత్తి అయినవే అయినప్పటికీ.. వాటిలో చాలావరకు చైనా పాత డిజైన్ల ఉత్పత్తులు లేదా చైనా తయారీ భాగాలపై ఆధారపడి ఇరాన్ రూపొందించుకుని ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే.. కొన్నేళ్లుగా ఇరాన్ ఆయుధగార నిర్మాణంలో చైనా కీలకంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో డ్రాగన్ దేశం సాయంలేకుండా.. ఇరాన్ ఇంత పెద్దఎత్తున క్షిపణులు, డ్రోన్ల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అసాధ్యమని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు.

కాగా.. ఇరాన్‌కు1979–1989 కాలంలో తొలిసారి ఆయుధాలు సరఫరా చేసింది చైనా. పశ్చిమ దేశాలు విధించిన ఆయుధ నిషేధాల నడుమ 1986లో హై 2, సీ 801 యాంటీ షిప్ వ్యవస్థలను నాడు చైనా సరఫరా చేసింది. ఇరాన్‌కు చైనా అతిపెద్ద ఆయుధ సరఫరాదారుల్లో ఒకటని స్టాక్‌హోమ్ పీస్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. విమానాలు, క్షిపణులు, తుపాకీ వ్యవస్థలు సహా రక్షణ పరికరాలను అందించిందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. 2005లో ఇంటర్నేషనల్ ఆటోమిక్ ఎనర్జీ ఏజెన్సీ ఇరాన్ అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం పాటించలేదనే కారణంగా ఇరాన్‌కు చైనా ఆయుధ సామగ్రి సరఫరాను నిలిపివేసింది. అమెరికా ఆంక్షలు చైనా ఆయుధ విక్రయాలను మరింత నియంత్రించాయి. ఇరాన్‌పై చేస్తున్న పోరులో భాగంగా.. ఆ దేశ యుద్ధనౌక ఐరిస్ దేనా పై అమెరికా దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తీవ్రంగా ఖండించారు. దీనికి తగిన బదులు తీర్చుకుంటామని హెచ్చరించారు. ఇరాన్‌కు 2000 మైళ్ల దూరంలో సముద్రంలో అమెరికా దారుణానికి పాల్పడిందని అరాగ్చీఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ నౌక భారతదేశానికి వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. అక్కడినుంచి తిరిగివెళ్తుండగా అంతర్జాతీయ జలాల్లో ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా దేనాపై దాడి చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. దీనికి అగ్రరాజ్యం తీవ్రంగా పశ్చాత్తాపపడాల్సిన సమయం త్వరలోనే వస్తుందని హెచ్చరించారు. ఐరిస్ దేనా–75పై అమెరికా జలాంతర్గామితో దాడి చేసి ముంచేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో నౌకలో 180 మంది సిబ్బంది ఉన్నారు. శ్రీలంక భద్రతా దళాలు కొందరిని రక్షించగా, 87 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ పోర్టులో భారీ పేలుళ్లు వినిపించాయి. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ నేవీ స్థావరంపై దాడి జరిగినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇది అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధికి సమీపంలో ఉంటుంది. పేలుళ్ల కారణంగా జరిగిన నష్టం గురించి ఇంకా తెలియరాలేదు.

## ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

తీర్పు ఇచ్చింది. ఇటీవల 1977 అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద ట్రంప్ విధించిన భారీ టారిఫ్‌లను సుప్రీం కోర్టు రద్దు చేసింది. ఇకపై ఈ టారిఫ్‌ల వసూళ్లు నిలిపివేయాలని కోర్టు అధికారులకు ఆదేశించింది. అయితే, ఇప్పటికే వసూలు చేసిన సుంకాలను తిరిగి ఇవ్వాలా లేదా అన్న అంశంపై స్పష్టత ఇవ్వలేదు. తాజాగా ట్రేడ్ కోర్టు తీర్పుతో ఆ విషయంపై స్పష్టత వచ్చింది. అట్మస్ ఫిల్ట్రేషన్ అనే సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి రిచర్డ్ ఈటన్, ఈ సుంకాలు చెల్లించిన దిగుమతిదారులు రీఫండ్ పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. అలాగే టారిఫ్‌ల రీఫండ్‌కు సంబంధించిన కేసులను తానే పర్యవేక్షిస్తానని తెలిపారు. అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై విధించిన సుంకాలు సాధారణంగా 'లిక్విడేషన్' అనే పక్రియ ద్వారా ఖరారు అవుతాయి. ఈ పక్రియలో కస్టమ్స్ అధికారులు నిర్ణయించిన సుంకాలపై దిగుమతిదారులు అభ్యంతరం వ్యక్తం చేయడానికి 180 రోజుల గడువు ఉంటుంది. ఆ గడువు దాటితే నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించాల్సిందే. ఇప్పటికే లిక్విడేషన్ పక్రియ పూర్తయిన దిగుమతుల విషయంలో కూడా టారిఫ్‌లు లేకుండా కొత్తగా లెక్కలు చేయాలని సూచించింది. ఇదిలా ఉండగా, ప్రపంచ దేశాలపై సుమారు 15 శాతం వరకు కొత్త సుంకాలను విధించే ప్రతిపాదన ఈ వారం అమల్లోకి రావొచ్చని అమెరికా ఆర్థిక శాఖ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తెలిపారు.

## బెంగాల్ గవర్నర్ ఆనందబోస్ రాజీనామా

మొదటిపేజీ తరువాయి..

పశ్చిమ బెంగాల్ లోక్ భవన్ వర్గాలు వెల్లడించాయి. అయితే, ఆయన రాజీనామాకు గల స్పష్టమైన కారణాలు తెలియరాలేదు. సీవీ ఆనంద బోస్ రాజీనామాపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. ఆయన రాజీనామా విషయం తెలిసి తాను షాకయ్యానని చెప్పారు. 'గవర్నర్ రాజీనామాకు గల కారణం ప్రస్తుతానికి నాకు కూడా తెలియదు. ప్రస్తుత పరిస్థితుల్ని చూస్తుంటే నాకేమీ ఆశ్చర్యం అనిపించడం లేదు. త్వరలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి నుంచి ఆయన మీద రాజకీయపరమైన ఒత్తిడి ఉండొచ్చు. కొత్త గవర్నర్‌గా తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిని నియమిస్తున్నట్లు కేంద్ర మంత్రి నుంచి సమాచారం అందింది. గవర్నర్ తొలగింపు, కొత్త గవర్నర్ నియామకంలో కేంద్ర మంత్రి నన్ను సంప్రదించలేదు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. సహకార విధానానికి కేంద్రం తగిన గౌరవం, ప్రాధాన్యం ఇవ్వాలి. రాష్ట్రాల గౌరవాన్ని కాపాడాలని మమత వ్యాఖ్యానించారు. ఇక.. గవర్నర్‌గా రాజీనామా చేసిన సీవీ ఆనంద బోస్ పశ్చిమ బెంగాల్‌లో మూడున్నరేళ్లు సేవలందించారు. ఆయనకు, సీఎం మమతా బెనర్జీకి మధ్య అనేక విభేధాలు తలెత్తాయి. అందువల్లే గవర్నర్ల వ్యవస్థను మమత తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆనంద బోస్ ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. ఆయన కేంద్ర మంత్రుల్ని తన రాజీనామా విషయంపై సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు త్వరలోనే నోటిఫికేషన్ వెలువడనుంది.

## నేటి నుంచి 99 రోజుల ప్రజాపాలన

మొదటిపేజీ తరువాయి..



చేశారు.మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగు మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

మొదటిపేజీ తరువాయి..

ముగిసింది. మరో ఎమ్మెల్యే దానం నాగేందర్ విచారణ పూర్తి కాలేదు. ఆయన విచారణను శనివారానికి అంటే.. మార్చి 7వ తేదీకి వాయిదా వేశారు. ఈ కేసులో శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఇరు వర్గాలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు సూచించారు. దీంతో ఈ పిటిషన్లను స్పీకర్ శనివారం విచారించనున్నారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొన్న పలువురి ఎమ్మెల్యేల విచారణ ఇప్పటికే పూర్తయింది. వారందరికి స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్ చీట్ ఇచ్చిన విషయం విదితమే. ఈ కేసులో ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను విచారించాల్సి ఉంది. ఆయన విచారణ కూడా పూర్తయితే.. ఈ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి వస్తుంది.

**CHANGE OF NAME**

I, SHAIK JAMEER, S/o SHAIK SAYYAD, Aged: 39 years, R/o H.No. 3-73, Jafrabad, Soan Mandal, Nirmal District, Telangana – 504105, hereby declare that my name is recorded as "SHAIK JAMEER" (Father's Name: SHAIK SAYYAD) in my SSC records.However, in my Driving Licence No. TS30120150001756, my name is mentioned as "SAYED JAMAR" and my father's name as "SAYED SAB."I hereby declare that both the names "SHAIK JAMEER" and "SAYED JAMAR" refer to one and the same person, i.e., myself, and hereafter I shall be known as SHAIK JAMEER for all official purposes.
Date: 05-03-2026
Place: Nirmal, Telangana
SHAIK JAMEER
(Deponent)

**CHANGE OF NAME**

I, **TAUFEEQUE AHMED W/O SYED MUZAFFAR HUSSAIN (old name)** hereby changing my Name and hence forth in future I would be known as **SYED TAUFEEQ AHMED W/O SYED MUZAFFAR HUSSAIN (new name)** H.No, 9-425/1 Teachers Colony, Adilabad 504001 Telangana State.
**DECLARANT.**
**SYED TAUFEEQ AHMED**
**S/O SYED MUZAFFAR HUSSAIN**
**Place: Adilabad**
**Date: 06-03-2026**

**CHANGE OF NAME**

I, **NAJEEBUNNISA W/O SYED TAUFEEQ AHMED** (old name) hereby changing my Name and henceforth in future I would be known as **SYEDA NAJEEBUNNISA W/O SYED TAUFEEQ AHMED (new name)** H.No, 9-425/1 Teachers Colony, Adilabad- 504001, Telangana State.
**DECLARANT.**
**SYEDA NAJEEBUNNISA**
**W/O SYED TAUFEEQ AHMED**
**Place: Adilabad**
**Date: 06-03-2026**

## మంచిర్యాలలో ఐటీఐలో జాబ్ మేళా

- 11 కంపెనీలతో 395 ఖాళీలు -- యువతకు మంచి అవకాశం
- ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ వై. రమేష్




**మంచిర్యాల, మార్చి 5 (ప్రజాజ్యోతి) :** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 9న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వై.రమేష్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో హైదరాబాద్ సహా పలు ప్రాంతాలకు చెందిన 11 ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయని ఆయన తెలిపారు. మొత్తం 395 ఖాళీలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.

**జాబ్ మేళాలో పాల్గొనే సంస్థలు మరియు ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి :** ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ -- 80 పోస్టులు (స్టైఫండ్ 13 వేల 320), గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ -- 100 పోస్టులు (స్టైఫండ్ 15 వేల 500), ఎన్ఆర్‌బీ బేరింగ్స్ లిమిటెడ్ -- 50 పోస్టులు (స్టైఫండ్ 15 వేల 600), ట్రూజాన్ సోలార్ లిమిటెడ్ -- 10 పోస్టులు (స్టైఫండ్ 13 వేల 500), కోకా-కోలా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ -- 60 పోస్టులు (స్టైఫండ్ 15 వేలు), ది సిర్పూర్ పేపర్ మిల్స్, కాగజ్‌నగర్ -- 40 పోస్టులు (స్టైఫండ్ 12 వేల 345), ఓరియంట్ సిమెంట్ (అదాని) ప్రైవేట్ లిమిటెడ్, దేవాపూర్ -- 20 పోస్టులు (స్టైఫండ్ 12 వేలు), శ్రీ బాలాజీ ఎలక్ట్రికల్ సర్వీసెస్ (వి-గార్డ్), మంచిర్యాల -- 3 పోస్టులు (స్టైఫండ్ 10 వేలు), రేడియల్స్ ఇంటర్నేషనల్ మైనింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఖైరిగూడ -- 10 పోస్టులు (స్టైఫండ్ 15 వేలు), స్కైరోట్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ -- 20 పోస్టులు (స్టైఫండ్ 12 వేలు), సహస్ర ఎంటర్‌ప్రైజెస్ (క్రాంప్టన్) ప్రైవేట్ లిమిటెడ్, మంచిర్యాల -- 2 పోస్టులు (స్టైఫండ్ 10 వేలు). ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్, మెషినిస్ట్ తదితర ట్రేడ్లకు చెందిన అభ్యర్థులకు ఈ అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు రిజ్యూమ్/బయోడేటా, ఎస్ఎస్సీ, ఐటీఐ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు తదితర పత్రాలతో హాజరుకావాలని సూచించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ వై. రమేష్ కోరారు.

## వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**మంచిర్యాల, మార్చి 5 (ప్రజా జ్యోతి) :** వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మోసిన్ అహ్మద్ ఆధ్వర్యంలో రాష్ట్ర వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం డైరీ, క్యాలెండర్ ల ఆవిష్కరణ కార్యక్రమంను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి చేతుల మీదుగా డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి వసతి గృహ సంక్షేమ అధికారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవో సంఘం మంచిర్యాల జిల్లా స్థాయిలో కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు గోపాల్, టి హెచ్ డబ్ల్యు ఓ కార్యదర్శి కె. శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు, అధికారులంత కలిసి సమన్వయంతో పని చేయాలి



**నేరడిగొండ, మార్చి 5 (ప్రజా జ్యోతి) :** ప్రజా ప్రతినిధులు, అధికారులంతా కలిసి సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో శేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని సమావేశ మందిరంలో గురువారం 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై మండల స్థాయి అధికారులతో పాటు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికను గ్రామ స్థాయిలో కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ శ్యామ్ సుందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి, ఏపీఓ వసంత్ రావ్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జొన్న, శనగ పంటల క్షేత్ర ప్రదర్శన.. రైతులకు శాస్త్రవేత్తల సలహాలు



**నేరడిగొండ, మార్చి 5:(ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలో గురువారం జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ ఆధ్వర్యంలో జొన్న పంట క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మోహన్ దాస్ హాజరై రైతులకు జొన్న పంట సాగు విధానాలపై అవగాహన కల్పించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందే విధానాలను రైతులు అనుసరించాలని సూచించారు. శనగ పంట లో వస్తున్నటువంటి విల్ట్ నివారణకు ట్రైకోడెర్మా అనే మందును పశువుల పేడ లో కలిపి విల్ట్ వచ్చిన ప్రదేశములతో చల్లితే విల్ట్ ని నివారించవచ్చని, అదేవిధంగా జొన్న పంటలో వచ్చే పురుగులు, తెగుళ్ల నివారణ చర్యలు, సరైన రకాల ఎంపిక, సమగ్ర పంట నిర్వహణపై వివరించారు. మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి, మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కుమారి ఏఈఓ ఆర్.సాయి కీర్తన, గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి, మాజీ జెడ్పిటిసి గడ్డం భీమ్ రెడ్డి, వి నారాయణరెడ్డి, బి. రిషికేష్, బాధ వెంకటరమణ, వి ప్రమోద్, పి రమణ, ఎస్. లక్ష్మారెడ్డి, వి వినోద్, బి.వెంకటరమణ, బి విలాస్,పి. సునీల్ వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఘనంగా జాతీయ భద్రతా దినోత్సవం





**జైపూర్ మార్చి 05 ప్రజాజ్యోతి :** జైపూర్ మండలంలోని సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్‌లో 55వ జాతీయ భద్రతా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టిపిపి జీఎం ఎం. నరసింహ రావు ముఖ్య అతిథిగా హాజరై సేఫ్టీ ఫ్లాగ్‌ను ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జీఎం ఎం. నరసింహారావు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన పనిలోనే కాకుండా నిత్యజీవితంలో కూడా భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఉద్యోగి భద్రంగా ఉంటే అతని కుటుంబం కూడా భద్రంగా ఉంటుందని తెలిపారు. సింగరేణి సంస్థ భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ఆ తర్వాతే ఉత్పత్తి మరియు ఉత్పాదకతకు ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తే సంస్థ అభివృద్ధి చెందుతుందని అన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో గత 13 సంవత్సరాలుగా జాతీయ భద్రతా దినోత్సవాలను నిర్వహిస్తూ ఉద్యోగుల్లో భద్రతపై అవగాహన పెంపొందిస్తున్నామని తెలిపారు. పని ప్రదేశాల్లో భద్రతా విషయంలో సూపర్వైజర్ల పాత్ర కీలకమని, ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలు పాటించేలా వారు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రమాదాలు లేకుండా ఉత్పత్తి సాధించడం మన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం రక్షణ పరికరాలు, భద్రతా కిట్లను అధికారులు పరిశీలించారు. ఈ ఏడాది జాతీయ భద్రతా దినోత్సవం భద్రతను పెంపొందించడానికి ప్రజలను నిమగ్నం చేయండి, అవగాహన కల్పించండి మరియు శక్తివంతం చేయండి అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం (పీసీఎస్) అండ్ (ఓ, ఎం) ఎం. మదన్ మోహన్, పీఎంపీఎల్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్, ఏజీఎం (సోలార్) ఎస్. శ్రీనివాస్, ఏఐటీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ జోగు పర్శయ్య, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ పంతులా, డీజీఎంలు అజాజుల్లా ఖాన్, శ్రీధర్, శివ ప్రసాద్, వేణుగోపాల్, జనగామ శ్రీనివాస్, డి. కిరణ్ బాబు, వాసుదేవ మూర్తి, స్వామిరాజు, సేఫ్టీ ఆఫీసర్ పులి సురేష్, పీఎంపీఎల్ సేఫ్టీ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ తదితర అధికారులు, ఉద్యోగులు మరియు పవర్ మెక్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పాలనపై 'స్లేట్ ఎక్సలెన్స్' విద్యార్థుల అధ్యయనం





**కామన్‌పల్లి గ్రామ పంచాయతీ సందర్శన**

**జన్నారం, మార్చ్ 5 (ప్రజాజ్యోతి) :** పుస్తకాల్లో చదువుకునే పాఠాలకు క్షేత్రస్థాయి అనుభవం తోడైతేనే విద్యార్థులకు సంపూర్ణ అవగాహన లభిస్తుందని స్లేట్ ఎక్సలెన్స్ స్కూల్ నిరూపించింది. పాఠశాల చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ షెరీన్ ఖాన్ దిశానిర్దేశంలో, విద్యార్థులు బుధవారం మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండలం, కామన్‌పల్లి గ్రామ పంచాయతీని విద్యా పర్యటనలో భాగంగా సందర్శించారు. చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మార్గనిర్దేశం ఈ పర్యటనను ప్రారంభించే ముందు చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి గారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. "విద్యార్థులు కేవలం మార్కుల కోసమే కాకుండా, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలి. గ్రామాలు దేశానికి వెన్నెముక వంటివని, అక్కడి పాలనా వ్యవస్థను అర్థం చేసుకోవడం ద్వారానే మీరు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు" అని ఆయన మార్గనిర్దేశం చేశారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పర్యటనలో ప్రధానంగా గ్రామ సర్పంచ్ పేరం శ్రీనివాస్ తో విద్యార్థుల సమావేశం అయ్యారు. ఒక గ్రామ పంచాయతీ ఎలా పనిచేస్తుంది? గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పాత్ర ఏమిటి? వంటి అంశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన ఓపికగా సమాధానాలిచ్చారు.

**అభివృద్ధి పనులు :** గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్ల నిర్మాణం గురించి వివరించారు. **ప్రభుత్వ పథకాలు :** రైతులకు మరియు మహిళలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్తున్నారో వివరించారు.

**సామాజిక సేవా కార్యక్రమాలు :** విద్యార్థులు కేవలం సందర్శనకే పరిమితం కాకుండా, గ్రామంలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లి మొక్కల నాటడం: పర్యావరణ పరిరక్షణలో భాగంగా సర్పంచ్ తో కలిసి విద్యార్థులు గ్రామంలో మొక్కలు నాటారు.

**నిత్యావసర వస్తువుల పంపిణీ:** సామాజిక బాధ్యతగా గ్రామంలోని పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు.

**హోలీ సంబరాలు :** గ్రామస్తులతో కలిసి విద్యార్థులు హోలీ వేడుకల్లో పాల్గొని, గ్రామీణ సంస్కృతిని, ఐక్యతను చాటారు. ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయుల సందేశం

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శిరీన్ ఖాన్ మాట్లాడుతూ, విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలని కోరారు. విద్యార్థులకు పంచాయతీ రాజ్ వ్యవస్థపై ప్రత్యక్ష బోధన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమీర్ అలీ, కృష్ణ , చందన తదితరులు పాల్గొన్నారు.

## పీవీవైఎస్ తెలంగాణ ఆధ్వర్యంలో పాలీసెట్-2026 మోడల్ టెస్ట్ పోస్టర్ విడుదల

**ఈనెల 8న మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా వద్ద వాగ్దేవి డిగ్రీ కాలేజీలో పరీక్ష**







**మంచిర్యాల, మార్చి 5 (ప్రజాజ్యోతి) :** పటేల్ విద్యార్థి యువజన సంఘం (పీవీవైఎస్) తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాలీసెట్--2026 మెగా గ్రాండ్ మోడల్ టెస్ట్ కు సంబంధించిన పోస్టర్‌ను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ ఆధ్వర్యంలో గురువారం విడుదల చేశారు. ఈ పోస్టర్‌ను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, మంచిర్యాల అదనపు కలెక్టర్ జి.శ్రీనివాస్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఈ మోడల్ టెస్ట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పరీక్ష విధా నం, ప్రశ్నల స్థాయి గురించి ముందుగానే అవగాహన పొందేందుకు ఈ పరీక్ష మంచి అవకాశం అవుతుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్‌లో చేరాలను కునే విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మోడల్ టెస్ట్‌లో పాల్గొనాలని సూచించారు. ఈ పరీక్ష ఈనెల 8న మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా వద్ద వాగ్దేవి డిగ్రీ కాలేజీలో ఉదయం 11 గంట లకు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని పటేల్ విద్యార్థి యువజన సంఘం ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో పీవీవైఎస్ నాయకులు జాబు ఆశిష్ కుమార్ పటేల్, అక్షిత్, ఆదిత్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌కే-ఎన్‌టి గని సమస్యలపై సిఐటియు వినతి పత్రం



**గని మేనేజర్‌కు కార్మికుల డిమాండ్లు**

**మంచిర్యాల, 5, మార్చి (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలోని సింగరేణి శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఆర్‌కే--ఎన్‌టి (న్యూటెక్) గనిలో నెలకొన్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సింగరేణి కొల్లిరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎస్‌సీఈయూ-సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గత రెండు రోజులుగా మూడు షిఫ్ట్‌లలో పనిచేస్తున్న కార్మికులందరి నుంచి సంతకాలు సేకరించి, బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆర్‌కే-న్యూటెక్ గని మేనేజర్ కూరపాటి శ్రీనివాస్‌కు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గనిలో పనిచేస్తున్న కోల్ కట్టర్ సపోర్ట్ మీనులకు నాణ్యమైన బిట్లు అందించాలని, రీకండిషన్ డ్రిల్ రాడ్స్ వినియోగాన్ని నిలిపివేయాలని కోరారు. పర్మినెంట్ కార్మికుల స్థానంలో యాక్టింగ్ కార్మికులను అధికంగా నియమించడం వల్ల పని ఒత్తిడి పెరుగుతోం దని, అందుకు బదులుగా పర్మినెంట్ కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్‌లో పనిచేస్తున్న కార్మికులకు ఆర్‌ఓ వాటర్ సరఫరా చేయాలని సూచించారు. అలాగే క్యాంటీన్, బంకర్ చైర్మన్, చైర్ సిస్టమ్ ఆపరేటర్, స్టోర్ ఇష్యూ మజ్దూర్లు, బిట్ షార్పనర్ వంటి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. షార్ట్ ఫైర్ కార్మికులకు రెగ్యులేషన్ ప్రకారం కేబుల్ అందించాలని తెలిపారు. గని ఆవరణలో చర్మరోగాలతో తిరుగుతున్న కుక్కలను వెంటనే తరలించాలని యాజమాన్యాన్ని కోరారు. ఇక ఆర్ఎల్‌సీ నిర్వహించిన సమావేశంలో రెండు నెలల క్రితం తీసుకున్న నిర్ణయాలు ఇప్పటికీ అమలు కాలేదని, దీంతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని సిఐటియు నాయకులు అ న్నారు. గనుల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించి, కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు, సంక్షేమ అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని, గనుల్లో నీటి సమస్యలు మరియు ఇతర సదుపాయాల కొరతను వెంటనే పరిష్కరించాలని కోరారు. అండర్‌గ్రౌండ్‌లో పనిచేసే కార్మికులకు అదనపు భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు పనిభారం తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. గనుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కూడా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.



అదేవిధంగా ఆర్ఎల్‌సీ నిర్వహించిన రెండు సంవత్సరాల ఎన్నికల కాలపరిమితి ముగిసినందున అన్ని కార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని సిట్టు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులు జె. వెంకటేష్, క్లారికల్ స్టాఫ్ ఇంచార్జ్ అశోక్, షిఫ్ట్ ఇంచార్జ్ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌ను తనిఖీ చేసిన పొనకల్ సర్పంచ్



**జన్నారం, మార్చ్ 5 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడీ సెంటర్ 3 ను గురువారం రోజున పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ ఆకస్మితంగా తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్లోని రిజిస్టర్లను, ఆహార పదార్థాలను పరిశీలించారు. అంగన్వాడీ సెంటర్ పనితీరు గురించి విద్యార్తులను, తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొనకల్ సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సంగ కవిత,పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## పాక్ పట్ల ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంపీఓ జ్యోతి



**సోన్, మార్చి 05 (ప్రజాజ్యోతి) :** మండలం పాక్ పట్ల గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం రోజున ఎంపీఓ జ్యోతి సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని, ఆత్మస్థైర్యంతో ప్రణాళిక బద్దంగా చదివి, మంచి మార్కులతో విజయం సాధించాలని, విద్యార్థులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.వెంకన్న, పంచాయతీ కార్యదర్శి చంద్ర భూషణ్ రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## బీర్ నందిలో పారిశుద్ధ పనుల సందర్శన

**ఖానాపూర్ మార్చి 5 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని బీర్ నంది గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ పనులను మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ఎంపీడీవో రమాకాంత్ ఎంపీవో రత్నాకర్ రావు పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ మేరకు రోడ్ల వెంట చెత్తాచెదారంతోపాటు మురికి కాలువలను పంచాయతీ సిబ్బందితో శుభ్రపరిచారు అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో పరిసరాలను పరిశీలించి విద్యార్థుల హాజరు శాతాన్ని తనిఖీ చేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివిఎల్‌వి ప్రసాద్ అడిగి తెలుసుకున్నారు అనంతరం పంచాయతీ రికార్డులను పరిశీలించారు.



## ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాలకు సొంత గూడు

- కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదలకు సొంతింటి కల సాకారం
- లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 5 (ప్రజాజ్యోతి): ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం కలలుగన్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత గృహ స్వప్నం నెరవేరిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై దంపతులకు





నూతన వస్త్రాలు అందించి అభినందించారు. గురువారం వనపర్తి మండలం అచ్చుతాపురం గ్రామానికి చెందిన జయమ్మ–చంద్రశేఖర్ గౌడ్, బాలమ్మ–రామస్వామి దంపతులు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అలాగే పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన మేకల వెంకటయ్య–తిరుపతమ్మ, ఈడిమాకుల కృష్ణయ్య–నారమ్మ, కురుమూర్తి లక్ష్మీ కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరై నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్నామని, ఆర్థిక ఇబ్బందుల వల్ల అద్దె ఇళ్లలోనే జీవనం గడిపామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షలు మంజూరు చేయడంతో తమ సొంత ఇంటి కల నెరవేరిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతోనే తమకు ఇల్లు నిర్మించుకునే అవకాశం లభించిందని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పీసీసీ సభ్యుడు తైలం శంకర్ ప్రసాద్, మండల మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండల అధ్యక్షుడు రవికిరణ్, న్యాయవాది తిరుపతయ్య, గ్రామ నాయకులు పాపిరెడ్డి, పెద్దమందడి మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఐ సత్యరెడ్డి, చిన్న మందులు సర్పంచ్ స్వరూప వెంకటస్వామి, దొడగుంటపల్లి సర్పంచ్ పెంటయ్య, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, సుదర్శన్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు గణితంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- వనపర్తి జెడ్పీ బాలికల పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

వనపర్తి ప్రతినిధి, మార్చి 5 (ప్రజాజ్యోతి): పదో తరగతి విద్యార్థులు గణిత విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఒక్కరు కూడా ఫెయిల్ కాకుండా మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం ఆయన వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలను



ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలనీ, వడించే ముందు సూపర్వైజర్ తప్పనిసరిగా ఆహారాన్ని రుచి చూసి తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఆహారాన్ని గ్యాస్ సిలిండర్‌పైనే వండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో సమావేశమై రాబోయే బోర్డు పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్ ను సందర్శించి విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు సముదాయంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జిని కలిసిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, మార్చి 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా కోర్టు సముదాయంలో గురువారం ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎన్. ప్రేమ లతను జిల్లా కలెక్టర్ ఖుష్బూ



గుప్తా మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్‌లో జరిగిన ఈ భేటీ సందర్భంగా జిల్లా పరిపాలన మరియు న్యాయ వ్యవస్థ మధ్య సమన్వయం, ప్రజలకు న్యాయ సేవలు మరింత సమర్థంగా అందే విధానాలపై పరస్పరం చర్చించారు.
జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలులో న్యాయ వ్యవస్థతో సమన్వయం కీలకమని ఈ సందర్భంగా ఇరువురు అభిప్రాయపడ్డారు. సమావేశం అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

- అధికారులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాలు

వనపర్తి ప్రతినిధి, మార్చి 5 (ప్రజాజ్యోతి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి కార్యక్రమ అమలుపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. పరిశుభ్రత, ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, సంక్షేమం, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, క్రీడలు, మహిళలు, పర్యావరణం వంటి ప్రభుత్వ రంగాలకు సంబంధించిన 10 థీమ్‌లపై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 6 నుంచి 15 వరకు పరిశుభ్రత, ఫైళ్ల క్లియరెన్స్ థీమ్ అమలులో భాగంగా అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో కార్యక్రమ ప్రారంభోత్సవం నిర్వహించి ర్యాలీలు,



శ్రమదానం చేపట్టాలని ఆదేశించారు. కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను యుద్ధ ప్రాతిపదికన క్లియర్ చేసి సంబంధిత లబ్ధిదారులకు సమాచారం అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమాల్లో చేపట్టే ప్రతి పనిని ఫోటోలు, వీడియోల రూపంలో డాక్యుమెంటేషన్ చేసి రోజువారీ నివేదికలు అందించాలని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్య నాయక్, జడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ యువతిపై... అత్యాచారయత్నం

- ఇద్దరిపై ఫోక్సో చట్టంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ కేసు నమోదు
- ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి

నాగర్ కర్నూల్ మార్చి5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలం మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన, మైనర్ యువతిపై అదే



గ్రామానికి చెందిన యువకులు చేపట్టి అత్యాచారానికి ఒడిగట్టిన సంఘటన బుధవారం రాత్రి కలకలం రేపింది. ఎస్సై కుటుంబ సభ్యుల వివరాల మేరకు ఇలా ఉన్నాయి లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవాల్లో భాగంగా మామిళ్ళపల్లి గ్రామంలో చెన్నకేశవ స్వామి నాటకం జరుగుతుండగా.. యువతి నాటకం చూసి ఇంటికి వెళ్లే క్రమంలో అదే గ్రామానికి చెందిన ఇద్దరికీ యువకులు తమ చెయ్యి పట్టుకొని సెట్టర్లోకి తీసుకొని అత్యాచారానికి ప్రయత్నించారని మైనర్ బాలిక తెలపడం జరిగిందని ఎస్సై వెంకట్ రెడ్డి వివరణలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు యువకులపై ఫోక్సో కేసు నమోదు తో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగిందని ఉప్పునుంతల




ఎస్సై వెంకట్ రెడ్డి వివరణలో పేర్కొన్నారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలను తర్వాత వెల్లడిస్తామన్నారు. మా అమ్మాయి పై అత్యాచార్యనికి ఒడిగట్టిన మానవ మృగాల పై కేసు నమోదు చేయాలి: మైనర్ బాలిక తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడుతూ అభం శుభం తెలియని మా అమ్మాయి 9వ తరగతి చదువుతున్న మైనర్ పై లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో చెన్నకేశవ స్వామి నాటకం జరుగుతుండగా నాటకం తిలకించిన అనంతరం మా అమ్మాయి మరో అమ్మాయితో కలిసి ఇంటికి వస్తున్న నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు రమేష్ యాదవ్, వంగ నాని తమ అమ్మాయి చెయ్యి లాగి ఒక సెట్టర్ లోకి తీసుకొని అత్యాచారానికి ప్రయత్నిస్తుండగా.. నిందితుల వద్ద నుంచి తప్పించుకొని రావడం జరిగిందని తండ్రి వలిగే నరసింహ తల్లి వలిగే జంగమ్మ తెలిపారు. ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని మైనర్ అమ్మాయి తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. గ్రామంలో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా పోలీస్ శాఖ వారు కూడా నిఘా పెట్టాలని గ్రామస్తులు కోరారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక

ఈనెల 6న ఉమ్మడి జిల్లా సన్నాహక సమావేశం – 99 రోజుల కార్యాచరణకు కలెక్టర్ దిశానిర్దేశం

మహబూబ్‌నగర్, మార్చి 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సన్నాహక సమావేశాన్ని ఈనెల 6న మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జి మంత్రి, ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు హాజరుకానున్నారు.
గురువారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజులపాటు ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖలు సమన్వయంతో షెడ్యూల్ ప్రకారం రోజువారీ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. గ్రామ సభలు, మండల, నియోజకవర్గ మరియు జిల్లా స్థాయి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, ఫైల్ క్లియరెన్స్, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, మహిళా సంక్షేమం, యువత, క్రీడలు, పర్యావరణ పరిరక్షణ, డ్రగ్స్ నివారణ, రహదారి భద్రత వంటి అంశాలపై



ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసిన పథకాలు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యక్రమాలు, హెచ్‌పీవీ వ్యాక్సినేషన్, సోలార్ విద్యుత్ వినియోగం, అక్షరాస్యత పెంపు, గుణాత్మక విద్య, జాబ్ మేళాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను గ్రామ సభల్లో ప్రజలకు వివరించాలని సూచించారు. మార్చి 6 నుండి 15 వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో శానిటేషన్ కార్యక్రమాలు మరియు ఫైల్ క్లియరెన్స్ డ్రైవ్ చేపట్టాలని, పెండింగ్ ఫైళ్లను సెక్షన్ వారీగా జాబితా తయారు చేసి క్లియర్ చేయాలని ఆదేశించారు.
జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ను నోడల్ అధికారిగా, మండల స్థాయిలో ఎంపీడీవోలను నోడల్ అధికారులుగా నియమించి అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలను అమలు చేయాలని చెప్పారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, ఆర్డీవో నవీన్, మున్సిపల్ కమిషనర్లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై ప్రత్యేక నిఘా

వనపర్తి ప్రతినిధి, మార్చి 5 (ప్రజాజ్యోతి): జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. జిల్లా సంక్షేమ అధికారి కె. సుధారాణి ఆధ్వర్యంలో గురువారం బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓలు, సూపర్వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. వివాహాలకు శుభ ఘడియలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి సూచించారు. గ్రామస్థాయిలో అనుమానాస్పద సమాచారం లభించిన వెంటనే స్పందించి బాల్య వివాహాలను అడ్డుకోవాలని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఆడపిల్లలను భారంగా భావించడం, ఆర్థిక పరిస్థితులు వంటి కారణాలతో రహస్యంగా బాల్య వివాహాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తుగా గుర్తించి కట్టడి చేయాలని అధికారులకు సూచించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిపై, వివాహానికి సహకరించిన వారిపై, అలాగే వివాహం నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు




ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మమ్మ, హాజీరా బేగం, సూపర్వైజర్స్, డిసిపిఓ రాంబాబు, డిహెచ్ఈడబ్ల్యూ స్టాఫ్ సుమ, డిసిపియు సభ్యులు, డిడబ్ల్యుఓ సిబ్బంది పాల్గొన్నారు.





## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను వెంటనే పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ : మార్చి 05( ప్రజా జ్యోతి ) అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల పనులను త్వరగా పూర్తి చేసి, ప్రభుత్వానికి అప్పజెప్పాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను,గుత్తేర్లను ఆదేశించారు.గురువారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల,గన్యాగుల,పెద్ద ముద్దునూరు గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా డబుల్ బెడ్రూం నిర్మాణాలు ఉన్న గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన కలెక్టర్ అసంపూర్తిగా ఉన్న ఇళ్ల పనులన్నింటినీ పూర్తిచేయాలని,ముఖ్యంగా ఇళ్ల పెయింటింగ్ పనులను పూర్తి చేసి ప్రభత్వనికి అప్పగించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట
హౌసింగ్ పిడి సంగప్ప,ఎంపీడీవో,సర్పంచులు ఉన్నారు.

## వ్యవసాయ పొలంలో యువకుడి ఆత్మహత్య

పోలీసుల వేధింపులు కారణమని కుటుంబీకుల ఆరోపణ

అనాధలైన మృతుడి నలుగురు పిల్లలు

మల్దకల్ మార్చి 05(ప్రజా జ్యోతి ప్రతినిధి): మల్దకల్ మండల కేంద్రంలో గురువారం తన వ్యవసాయ పొలంలో ఉరి వేసుకుని యువకుడు మృతి చెందిన సంఘటన మల్దకల్ మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మల్దకల్ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి శేషన్న (38) గురువారం తెల్లవారుజామున తన వ్యవసాయ



పొలంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ విషయం దావానలంగా వ్యాప్తి చెందడంతో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు సంఘటన స్థలానికి చేరుకున్నారు.కాగా పోలీసులు విచారణ నిమిత్తం స్టేషన్ కు తీసుకెళ్లి వేధింపులు గురిచేసినందు వల్లే తమ కుమారుడు మృతి చెందాడని కుటుంబ సభ్యులు ధర్నా చేయాలని నిర్ణయం తీసుకోగా,పసిగట్టిన పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని మండల కేంద్రము మీదుగా కాకుండా మరో మార్గంలో జిల్లా కేంద్రం గద్వాలకు తరలించడానికి ప్రయత్నం చేశారు.ఈ విషయంలో పోలీసులకు,కుటుంబ సభ్యులకు వాగ్వివాదం జరిగింది.అయినా పోలీసులు సమన్వయంతో మృత దేహాన్ని మరో మార్గం గుండా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా ఈ కేసు విచారణ నిమిత్తమై స్థానిక పోలీసు అధికారులకు వివరణ కోరడానికి ప్రయత్నించగా వారు అందుబాటులోకి రాలేదు. మృతుడికి ఒక భార్య నలుగురు పిల్లలు ఉన్నారు.అనాధలైన ఆ నలుగురు పిల్లల భవిష్యత్తు దృష్ట్యా,తమ కుమారుడి మృతికి కారకులైన వారిని చట్టపరంగా శిక్షించి, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

## రామయ్య బౌలిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, మార్చి 5 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ నగరంలోని రామయ్య బౌలిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మథీన్ ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం





శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. అనంతరం మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం శాంతి, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సామాజిక సౌహార్దం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యుడు బెజ్జుగం రాఘవేందర్, కార్పోరేటర్లు ఫయాజ్, ముజీబ్, నాయకులు లీడర్ రఘు, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్మనబెట్లలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం.... మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా భూమి పూజ

కొల్లాపూర్ మార్చి 5 ప్రజా జ్యోతి కొల్లాపూర్ మండలం ఎన్మనబెట్ల గ్రామంలో పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసే చారిత్రాత్మక అడుగుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఎక్సైజ్ పర్యటక టూరిజం శాఖ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు. ఇందిరమ్మ గింజల లబ్ధిదారులకు స్వయంగా మంత్రి భూమి పూజ చేయడం ద్వారా ప్రభుత్వం పేదల పట్ల ఉన్న నిబద్ధతను మరోసారి



చాటిచెప్పారు. మంత్రి మాట్లాడుతూ.ఆడంబరాల కోసం అప్పులు చేయొద్దు ఉన్నంతలో గూడు నిర్మించుకుని కుటుంబ భవిష్యత్తు ను కాపాడుకోవాలి అంటూ మంత్రి గారు లబ్ధిదారులకు మార్గదర్శక సూచనలు చేశారు.కార్యక్రమంలో ఎన్మనబెట్ల గ్రామ మాజీ సర్పంచ్ మేకల నాగరాజ. మాజీ ఎంపీపీ నిరంజన్ రావు, మాజీ సర్పంచ్ పాశం నాగరాజు, ఉమాదేవి డిష్ సురేష్ రావు,వార్డు మెంబర్ లు పాశం శ్రీలత శ్రీను,మారెడి పద్మమ్మ, ఉల్లంగొండ్ల సుజాత ,చిన్న రాముడు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు.మాజీ జెడ్పిటిసి హన్మంతు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత అధికారులు. ఎంపీడీవో వెంకట్రావు. హౌసింగ్ ఏ.ఈ వెంకటేష్. గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం పెన్నులు,ప్యాడ్స్ పంపిన

గద్వాల (ప్రజా జ్యోతి) మార్చి 05: విద్యనే మనిషి జీవితాన్ని మార్చేది.జోగులాంబ గద్వాల జిల్లా పూడూరు గ్రామ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న 55 మంది విద్యార్థులకు పూడూరు గ్రామ స్థానిక యువ నాయకుడు వార్డు మెంబర్ ఎండీ.రఫీ అదే స్కూల్లో చదువుకున్న వ్యక్తి మళ్ళీ అదే స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు గురువారం ఎగ్జామ్ ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు.రఫీ మాట్లాడుతూ,పదవ తరగతి విద్యార్థులంతా ఎగ్జామ్స్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలి.మాన స్కూల్ ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని పరీక్షలు రాసేటప్పుడు ఎలాంటి టెన్షన్స్,భయము లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుజ్జన్న, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు,స్కూల్ చైర్మన్ గ్రామ యువకులు పాల్గొన్నారు.



## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్





హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 05, (ప్రజాజ్యోతి): ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ గురువారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, పూజారులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభం, మంగళ వాయిద్యాలతో కలెక్టర్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలను, స్వామి వారి ప్రసాదాన్ని కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో కుడా (కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) నిధులతో నిర్మాణం చేపట్టిన డార్మెటరీ హాలు పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు నిలిచిపోయి అసంపూర్తిగా ఉండటంపై వివరాలు తెలుసుకుని, పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో నర్మద, తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంబించిన సర్పంచ్ చింతల ఉమా రవిపాల్,



శాయంపేట మార్చి 5 ప్రజా జ్యోతి : శాయంపేట గ్రామంలోని 2వ 'వార్డ్ లో మండల పరిషత్ 2022- 23 మంజూరైన 1,30,000 నిధులతో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు గురువారం గ్రామ సర్పంచ్ చింతల ఉమా రవిపాల్ ప్రారంభించారు. డ్రైనేజీ నిర్మాణంతోపాటు, గ్రామ అభివృద్ధి ఎజెండాగా వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, వార్డు సభ్యులు కోల సుజాత తదితరులు పాల్గొన్నారు

## మినరల్ వాటర్ ప్లాంట్ కోసం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గది నిర్మాణం

– ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి మార్చి 5 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా (ఎస్)గ్రామంలోగురువారం ఇటీవల పర్యటన నేపథ్యంలో తండా ప్రజలు, స్థానిక నాయకుల విన్నపం మేరకు వాటర్ ప్లాంట్ కోసం ఒక చిన్న రూమ్ అవసరం ఉన్నది అని అడుగగా తక్షణమే స్పందించి, వారికి ఇచ్చిన హామీ ప్రకారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూమ్ నిర్మాణం పూర్తి చేయించి,గురువారం దాని నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, స్థానిక సర్పంచ్ సంతోష్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్ పార్టీ ముఖ్య నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

– పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి





వరంగల్, మార్చి 05(ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలంలోని కమర్పల్లి ఎంపీపీఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, వెంటనే శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు అనుకూలమైన పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. వంటగది పరిస్థితులు, వండిన ఆహారం, నిల్వ ఉంచిన సరుకులను పరిశీలించి విద్యార్థులకు పోషకాహారం నాణ్యతగా అందేలా చూడాలని సూచించారు. ఇదే పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్నారులకు అందిస్తున్న పోషకాహార పదార్థాలు, వాటి నిల్వ విధానం మరియు గడువు తేదీలను పరిశీలించారు. పిల్లలకు ఎల్లప్పుడూ తాజా మరియు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పిల్లల ఆరోగ్యం, విద్య పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమా, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## దామెర అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషకాహార కార్యక్రమం



దామెర, మార్చి 5 (ప్రజాజ్యోతి) : హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి లక్ష్యంగా పోషకాహార (పౌష్టికాహారం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని చిన్నారులు ఆరోగ్యంగా ఎదగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సెంటర్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి దామెర గ్రామ సర్పంచ్ గరిగే కల్పన కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ బత్తిని రాజు, వార్డు సభ్యులు ఇమ్మడి భారతి, రజినీకర్, వేల్పుల ప్రసాద్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గరిగే కల్పన కృష్ణమూర్తి మాట్లాడుతూ.. చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి సమతుల ఆహారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడీ సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తల్లిదండ్రులకు పౌష్టికాహార పదార్థాల ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలకు అందిస్తున్న ఆహారంలో ఉండే పోషక విలువల గురించి అవగాహన కల్పించారు. చిన్నారులకు గుడ్లు, పాలు, పండ్లు వంటి పోషకాహార పదార్థాలు పంపిణీ చేశారు. వార్డు సభ్యులు ఇమ్మడి భారతి రజినీకర్, వేల్పుల ప్రసాద్, శ్రీవాణి, శ్రీనివాస్, ఆశ వర్కర్లు టీచర్లు పిల్లల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, పిల్లల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఆరోగ్యంపై చైతన్యాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలిచింది.

## ఆదర్శ గ్రామంగా గోపాల్పూర్ సర్పంచ్ కర్రె లక్ష్మి కృషి





ఎల్కతుర్తి మార్చ్ 05 (ప్రజా జ్యోతి) : ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచ్ కర్ర లక్ష్మి ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారు. గ్రామ అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రతిరోజు ఉదయం గ్రామంలో తిరుగుతూ పరిశుభ్రత పనులు డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి సరఫరా వంటి సమస్యలను పరిశీలిస్తూ వెంటనే పరిష్కారం చూపిస్తున్నారు. గ్రామంలో ఎక్కడైనా సమస్య ఉన్నట్లు తెలిసిన తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ కాలువల శుభ్రపరచడం చెత్త నిర్వహణ త్రాగునీటి సౌకర్యాల మెరుగుదల వంటి పనులు కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజల సహకారంతో అన్ని విభాగాల్లో గోపాల్పూర్ ను ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలపాలని పెట్టుకున్నామని సర్పంచ్ కర్రె లక్ష్మి తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ఒకే తాటిపై నిలబడి కలిసి పనిచేస్తే గోపాల్పూర్ ను నిజమైన ఆదర్శ గ్రామంగా మార్చగలమని ఆమె అన్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించడం మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ఆమె స్పష్టం చేశారు. అలాగే రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గోపాల్పూర్ ను మండలంలోని కాక జిల్లాలో కూడా ఒక మోడల్ విలేజ్ గా నిలుపాలని సంకల్పంతో పనిచేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు ఏడాది నుంచి బకాయిలు

- ప్రజలు తీవ్ర ఇబ్బందులు
- పనిచేసిన కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలి
- ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకుడు కోరం చిరంజీవి



కన్నాయిగూడెం, మార్చి 5 (ప్రజా జ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో గత సంవత్సరం నుంచి ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన కూలీలకు ఇప్పటివరకు వేతనాలు చెల్లించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకుడు కోరం చిరంజీవి తెలిపారు. ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కొన్ని గ్రామాల్లో సర్వే నిర్వహించిన సందర్భంగా ఈ విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. గత సంవత్సరం నుంచి ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీలకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో వేతనాలు అందలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు తెలియజేసినా సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ఏపీఓ అధికారులు ఈ సమస్యను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా జీతాలు సమయానికి వస్తున్నప్పుడు, పేద కూలీలు కష్టపడి పనిచేసిన వేతనాలు మాత్రం ఎందుకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

## రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి

– జిల్లా కలెక్టర్ డా. సత్య శారద – మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళాలో కలెక్టర్





వరంగల్, మార్చి 05 (ప్రజాజ్యోతి) : మారుతున్న వాతావరణ పరిస్థితులు మరియు వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా రైతులు నూతన సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ ఆధునిక వ్యవసాయాన్ని చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అండ్ హెడ్ డాక్టర్ అరుణ జ్యోతి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి సాగుపై కిసాన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కిసాన్ మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ స్టాళ్లను కలెక్టర్ ప్రారంభించి పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, పంటల నిర్వహణ విధానాలు, యంత్రాల వినియోగం, పంట రక్షణ చర్యలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా సందర్శించి రైతులతో ముచ్చటించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా 2023--25 మధ్య నిర్వహించిన అధిక సాంద్రత పత్తి సాగు కార్యక్రమాలు, ప్రదర్శనలు, రైతు శిక్షణలు మరియు ఫలితాలను ప్రతిబింబించే రెండు సంవత్సరాల కార్యకలాపాల సీడీని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలు సూచించే ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా పంటల దిగుబడిని పెంచుకోవచ్చని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శిక్షణలు, శాస్త్రీయ సూచనలు సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతులను అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్ మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి పద్ధతిని రైతులు అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ పద్ధతితో గులాబీ రంగు పురుగు ప్రభావాన్ని కొంత వరకు తగ్గించుకోవచ్చని, కూలీల వ్యయం కూడా గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతిపై రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి.వి.నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్, వరంగల్ జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ అనురాధ, జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్లు సారంగం, సారంగపాణి, హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ నిర్మలతో పాటు కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజు, డాక్టర్ సాయికిరణ్, యంగ్ ప్రొఫెషనల్స్ హర్ష, సాయి చంద్ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రైతులకు శాస్త్రీయ వ్యవసాయం పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు ఆధునిక పద్ధతులను ప్రోత్సహించే వేదికగా నిలిచింది.

## బొల్లికుంటలో ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



వరంగల్ సిటీ, మార్చి 05 (ప్రజాజ్యోతి) : వరంగల్ ఈస్ట్ గురుకుల డిగ్రీ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నగరంలోని బొల్లికుంట గ్రామంలో ఏడు రోజుల పాటు చేపట్టిన ప్రత్యేక శిబిరం గురువారం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేశారు. మొదటి రోజు శిబిరం ప్రారంభోత్సవ సమావేశంతో ప్రారంభించిన అనంతరం వాలంటీర్లు బొల్లికుంటలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. రెండవరోజు శివాలయం ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. మూడవ రోజు గ్రామంలో ర్యాలీ నిర్వహించి మహిళా సాధికారత, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, విద్య ప్రాముఖ్యత వంటి అంశాలపై నినాదాలు చేశారు. నాలుగవ రోజు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పరిసరాలను శుభ్రంచేసి పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను గ్రామస్థులకు తెలియజేశారు. ఐదవ రోజు గ్రామంలో 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయసు నిరుద్యోగ యువతపై సర్వే నిర్వహించారు. ఆరవ రోజు బొల్లికుంట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల గోడలపై నీటి సంరక్షణ, విద్య ప్రాముఖ్యత వంటి సామాజిక సందేశాలతో వాల్ పెయింటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏడవ రోజు శిబిరం ముగింపు సందర్భంగా వాలిడిక్టరీ సమావేశం నిర్వహించబడింది. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వాలంటీర్లు ఫ్లాష్ మాబ్ ప్రదర్శన చేసి సమాజానికి అవగాహన కల్పించారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం పెంపొందడమే కాకుండా గ్రామాభివృద్ధికి అవసరమైన సామాజిక బాధ్యతను గుర్తుచేసింది. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలను గ్రామస్థులు మరియు అతిథులు అభినందించారు. ఇందుకు కారణమైన గురుకుల కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం కోఆర్డినేటర్ మాణిక్యరేఖను, విభాగ సభ్యులను ప్రిన్సిపల్ డా. వి రాధిక మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## జెడ్పి హెచ్ ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన



ఎల్కతుర్తి మార్చ్ 05 (ప్రజా జ్యోతి) : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలోని జెడ్.పి. హెచ్. ఎస్. పాఠశాల కాంపౌండ్ వాల్ కు సర్పంచ్ ముప్పు మానస మహేందర్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులు రూ.19.90 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఈ కాంపౌండ్ వాల్ పనులను ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుఖీనే సంతాజి హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముప్పు మానస మహేందర్ మాట్లాడుతూ, మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి నెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు,ఎంఈఓ చదువుల సత్యనారాయణ, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటా

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



ఆత్మకూరు, మార్చి 05 (ప్రజాజ్యోతి) : పార్టీ కార్యకర్తలు మరియు వారి కుటుంబాలు పార్టీకి బలమైన ఆధారం అని, వారికి ఎప్పటికీ అండగా నిలుస్తానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రం మరియు పెంచికలపేట గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన పెరుమాండ్ల ఉప్పలయ్య, సముద్రాల సరోజన, నాగెల్లి పాణి, కలకోట్ల సరోజన కుటుంబాలను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు. కార్యకర్తల కుటుంబాలకు ఎలాంటి కష్టకాలంలోనైనా తాను అండగా ఉంటానని ధర్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన మేయర్



వరంగల్ సిటీ, మార్చి 05(ప్రజాజ్యోతి): ఇటీవల హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పాయ్‌ను గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నగర మేయర్ గుండు సుధారాణి శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా కమిషనర్ గా సేవలు అందిస్తూ హన్మకొండ జిల్లా కలెక్టర్ గా నియామకం కావడం సంతోషంగా ఉందని ప్రజలకు మరింతగా వారి సేవలు అందిస్తారని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ జనార్ధన్, సి హెచ్ ఓ రమేష్, అకౌంట్స్ అధికారి శివ లింగం, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఎం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, ఈఈ సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో లోటుపాట్లు గుర్తించేందుకే సామాజిక తనిఖీ

– పిడి రామ్ రెడ్డి




రాయపర్తి, మార్చి 05 (ప్రజాజ్యోతి) : ఉపాధి హామీ పనుల్లో లోటుపాట్లు అవకతవకలు గుర్తించేందుకు ప్రతి ఏడాది సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించడం జరుగుతుందని డిఆర్డిఓ పిడి రామ్ రెడ్డి అన్నారు. గురువారం గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 16 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత ఏడాది ఏప్రిల్ 2024 నుంచి 31మార్చి 2025 వరకు నిర్వహించిన మండలంలోని 40 గ్రామాలలో చేపట్టిన పనులపై డిఆర్పిల నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషన్, ఏపీఓ కుమార్,పిఆర్ ఏఈ శ్రీప్రియ,వివిధ గ్రామాల సర్పంచులు, ఉపాధి హామీ పథకంలో పాల్గొన్న కూలీలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహణ – ప్రజాస్వామ్యంపై అవగాహన

గరిడేపల్లి,మార్చి 05(ప్రజా జ్యోతి):
గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మాక్ పోలింగ్ నిర్వహించారు.ఎన్నికల నిర్వహణ, పోలింగ్,ఈవీఎం, ఓటింగ్ విధానం,కౌంటింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఎంఈఓ,ప్రధానోపాధ్యాయు డు ఛత్రు నాయక్ ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించారు.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5





గంటల వరకు పోలింగ్ కొనసాగిం చారు.మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించారు. విద్యార్థులే పిఓ,ఏపీవో,ఓపిఓ, అభ్యర్థులుగా ఓటర్లుగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించి విజేతలను ప్రకటించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశ ప్రజలకు ఓటు హక్కును అందించడంలో గొప్ప పాత్ర పోషించారని తెలిపారు.ప్రతి పౌరుడికి సమానంగా ఓటు హక్కు లభించడం భారత ప్రజాస్వామ్యా నికి గొప్ప బలం అని చెప్పారు. విద్యార్థులు చిన్న వయసులోనే ప్రజాస్వామ్య విలువలను తెలుసుకోవడం చాలా అవసరమ ని,భవిష్యత్తులో బాధ్యతా యుతమైన ఓటర్లుగా మారాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఓటు హక్కుపై అవగాహన పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు జె.సాయిల్, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, సీఆర్పీలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ మార్చి 05(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను పరిశీ





లించేందుకు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఆల్ఫా జూనియర్ కాలేజ్, వేదాంత జూనియర్ కాలేజ్ లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు, శుభ్రమైన మూత్రశాలలు, ప్రథమ చికిత్సతో కూడిన మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని, మాల్ ప్రాక్టీస్ లేదా మాస్ కాపీయింగ్ వంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్షా హాలులోకి అనుమతించాలని పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. డి ఐ ఈ ఓ దస్రు నాయక్, అధికారులు ఉన్నారు.

## ప్రభుత్వ భూమి అర్హులైన పేదలకు ఇవ్వాలి

ఆలేరు మార్చి 5 ప్రజా జ్యోతి :
కొలనుపాక గ్రామంలో ప్రభుత్వ భూమి అర్హులైన పేదలకు ఇచ్చి ఇంటి స్థలాలు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేసి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాజు, ప్రవీణ్ ,ఉపేందర్, భవాని ,సంపత్ ,పార్వతి, వనిత ,సంధ్య, మౌనిక ,సుశీల తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

### విద్యార్థులతో భోజనం చేస్తూ ఆత్మీయంగా ముచ్చటించిన కలెక్టర్

నల్గొండ మార్చి 05 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
విద్యార్థులు పరీక్షల సమయంలో భయపడకుండ ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆయన తిప్పర్తి మండల కేంద్రంలో



కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడుతూ వారి చదువు పై ప్రశ్నలు అడిగారు.గత సంవత్సరం జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల విద్యార్థులు పదో తరగతిలో 563 మార్కులతో టాప్ ర్యాంక్ సాధించిన విషయాన్ని గుర్తుచేసిన కలెక్టర్, ఈసారి 563 కంటే ఎక్కువ మార్కులు ఎంతమంది తెచ్చుకుంటారని...? విద్యార్థులను అడిగారు. దీనికి పది మంది విద్యార్థినులు స్పందిస్తూ తాము 563 కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకుంటామని సమాధానం ఇచ్చారు. విద్యార్థుల ధైర్యాన్ని అభినందించిన కలెక్టర్, వారికి పలు ప్రశ్నలు వేసి సమాధానాలు తెలుసుకున్నారు. దీనిపై కలెక్టర్ విద్యార్థినులను ప్రోత్సహిస్తూ పరీక్షల సమయంలో భయపడ కుండా ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని



సూచించారు. తరువాత హాస్టల్ సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్, దోమలు ఉన్నాయా, బెంచీలు సరిపోతున్నాయా, మూత్రశాలలు బాగున్నాయా, ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అలాగే హాస్టల్ మెనూలో ఏ వంటలు చేశారో కూడా ప్రశ్నించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థినులతో కలిసి నేలపై కూర్చొని భోజనం చేశారు. మండల తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో జానయ్య, ఎంఈఓ నరసింహ నాయక్, ఏవో సన్నీ రాజు, ప్రిన్సిపాల్ కే. రాజరాజేశ్వరి, ఇంజనీరింగ్ ఏఈ జ్యోతి, సంబంధిత అధికారులు. కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

ఆలేరు మార్చి 5 ప్రజా జ్యోతి
ఉపాధ్యాయులు రెసిడెన్షియల్ పాఠశాలలో ఉంటున్నారా లేదా



పాఠశాలకు సమయానికి వస్తున్నారా లేదా సమయపాలన పాటించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రిన్సిపాల్ వెంకటమ్మకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని ఎస్సీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కూల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు ఇంటర్లో ఎంతమంది విద్యార్థులు పరీక్షకు హాజరవు తున్నారు, విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు ఇక్కడే ఉంటున్నారా లేక ఇంటి దగ్గర నుండి వచ్చి పోతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని



తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహారం ఉందా లేదా రోజు మెనూ ప్రకారం భోజనం రుచిగా పెడుతున్నారా లేదా అని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు వంట వన్డే బియ్యం పరిశీలించారు . కూరగాయలు గుడ్లు ఫ్రెష్ గా ఉన్నాయా లేవా అని చూశారు. ఆర్వో వాటర్ ఫిల్టర్ క్వాలిటీ రెగ్యులర్గా చెక్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

## సాగర్ ప్రాజెక్టు పరిశీలించిన కె.జి.బి ఓ చీఫ్ ఇంజనీర్

నాగార్జునసాగర్,మార్చి,5 ప్రజా జ్యోతి :
నాగార్జునసాగర్ ప్రాజెక్టును గురువారం కేంద్ర జల వనరుల సంఘం కృష్ణా గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజనీర్



ఎంఎస్ సహారే సందర్శించి పరిశీలించారు.దీనిలో భాగంగా నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం తెలియజేసే ప్రాంతాన్ని,డ్యాం క్రస్ట్ గేట్ల విభాగాన్ని,కంట్రోల్ రూమ్ లను పరిశీలించారు.వీరికి సాగర్ ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆండాలు,కృష్ణయ్య, సత్యనారాయణలు కేంద్ర జల వనరుల సంఘం చీఫ్ ఇంజనీర్ కి వివరించారు. అనంతరం టెలీమెట్రి విధానాన్ని పరిశీలించారు.అనంతరం వీరు నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని సందర్శించారు.బుద్ధ చరిత వనంలోని బుద్ధుని పాదాలు వద్ద పుష్పాంజలి ఘటించి వందనం సమర్పించారు.అనంతరం బుద్ధ చరితవనం,ధ్యానవనం,స్థూప వనాలను వీక్షించారు.మహా స్థూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్



రవిచంద్రులు వీరిచే బుద్ధ జ్యోతులను వెలిగించిన అనంతరం బుద్ధవనం కండువాలతో సత్కరించారు.సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునకొండ మ్యూజియాన్ని అక్కడ నిర్మించిన పునర్నిర్మిత కట్టడాలైన అశ్వమేధ యజ్ఞశాల,మహాస్తూపం,సింహాల విహారాన్ని సందర్శించారు.వీరికి స్థానిక టూరిజం గైడు సత్యనారాయణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు, బుద్ధవనం,నాగార్జునకొండ చారిత్రక విశేషాలను వివరించారు.వీరితోపాటు( సి డబ్ల్యూ సి )కేంద్ర జల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధీరజ్ సింఘాల్,జె.ఇ.ఉమా శంకర్ తదితరులు ఉన్నారు

## విద్యార్థులారా మీ లక్ష్యం దిశగానే మీ ప్రయాణం సాగాలి

### పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన మహారాజుల సేవా సంఘం

నాగార్జునసాగర్ మార్చి 5 ప్రజా జ్యోతి:
దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది క్రమశిక్షణతో కూడిన చదువే మిమ్మల్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది అని ఆలోచనలు సాగాలి అప్పుడే అనుకున్న విజయం సాధిస్తారు,పదవ తరగతి అనేది జీవితంలో కీలకమైన ఘట్టమని,ఈ సమయంలో ఏకాగ్రతతో చదివి ఉత్తమ




మహారాజుల సేవా సంఘం సభ్యులు పేర్కొన్నారు.నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ ప్రభుత్వ మోడల్ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు మహారాజుల సేవా సంఘం ఆధ్వర్యంలో సామాగ్రిని పంపిణీ చేశారు,ఈ సందర్భంగా సేవా సంఘం సభ్యులు మరియు ప్రధానోపాధ్యాయులు శేషు మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో గొప్ప లక్ష్యాలను కలిగి ఉండాలని సూచించారు. నిబద్ధత,నియమం,మరియు నిరంతరం లక్ష్యం వైపు మాత్రమే ఫలితాలు సాధించాలని కోరారు విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థితికి చేరుకున్న తర్వాత మీరు ఉన్న ఊరికి,కన్న తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహారాజుల సేవా సంఘం సభ్యులు బద్రి,వీర బాబు,నకులరావు, పుల్లారావు,సతీష్,షాను,జ్యోతి,అనూష, నాగరాజు ప్రధానోపాధ్యాయులు శేషు ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ టౌన్, మార్చి 05 (ప్రజా జ్యోతి):
కోదాడ పెన్షనర్ల సంఘ భవనంలో ఈనెల 7 న శనివారం నిర్వహించే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం



చేసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, సంఘ సభ్యులతో కలిసి బ్రోచర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. సోమాజిగూడ యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో నిపుణులైన వైద్య బృందం చే న్యూరో, గుండె, ఆర్థో వైద్యుల బృందం రానున్నారని తెలిపారు. ఈసీజీ, 2డి ఎకో, ఎముకల సాంద్రత వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయని ఇట్టి అవకాశాన్ని ఉద్యోగులు,పెన్షనర్లు,సామాన్య ప్రజలు సైతం అన్ని వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోదాడ సంఘ కార్యాలయంలో ముందుగా పేరు నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, సెక్రటరీ శ్యాంసుందర్ రెడ్డి, కోదాడ కార్యదర్శి రఘువర ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు జానయ్య, విద్యాసాగర్, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో దోమల మందు పిచికారీ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

కోదాడ టౌన్, మార్చి 05 (ప్రజా జ్యోతి):
కోదాడ రంజాన్ పండుగను పురస్కరించుకుని కోదాడ మున్సిపాలిటీ లోని 15వ వార్డులో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, స్థానిక కౌన్సిలర్ షేక్ షఫీతో కలిసి గురువారం



వార్డులో పర్యటించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డులోని గల్లీ గల్లీలో ఫాగింగ్ (దోమల మందు పిచికారీ) చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో రంజాన్ పండుగ సమీపిస్తున్న తరుణంలో మసీదుల పరిసరాల్లో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఖాజా, మసీదు మౌజాన్ నాజిం పాషా,వార్డు ఆఫీసర్ శివ, జవాన్ బాబురావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## నైట్ షిఫ్ట్ లో ఎంతమంది డాక్టర్లు ఉంటున్నారు

### జిల్లా కలెక్టర్ అనురాగు జయంతి

ఆలేరు మార్చి 4 ప్రజా జ్యోతి
ఆలేరు సిహెచ్సి సెంటర్లో నైట్ షిఫ్ట్ లో ఎంతమంది డాక్టర్లు ఉంటున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగు జయంతి





అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజుకు ఎంతమంది ఓపి రాస్తున్నారు అని రిజిస్టర్ చెక్ చేశారు. ఆస్పత్రిలో డెలివరీ వచ్చిన గర్భిణీ స్త్రీలని ఎప్పుడు అడ్మిట్ అయ్యారు ఇప్పటివరకు ఎక్కడా చెక్ అప్ చేయించుకున్నారు గర్భిణీ స్త్రీ యొక్క బ్లడ్ పర్సంటేజ్ ఎంత ఉంది అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఆస్పత్రిలో డెలివరీ జరిగిన మహిళతో మాట్లాడారు డెలివరీ తర్వాత రోజు మంచి ఆహారం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. ఆస్పత్రిలో శానిటేషన్ సిబ్బంది రెగ్యులర్గా వచ్చి క్లియర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ స్వప్న రాథోడ్, తాసిల్దార్ ఆంజనేయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### ఉప్లూర్ గ్రామంలో
# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి



**కమ్మర్‌పల్లి మార్చ్ 5,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి పథకం లబ్ధిదారులకు కమ్మర్ పల్లి తహసీల్దార్ ప్రసాద్, గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలందర్ చేతుల మీదుగా చెక్కుల పంపిణి చేయడం చేయడం జరిగింది,ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ శైలందర్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో ప్రజాపాలన చేస్తూ నిరుపేద ప్రజలకోసం వారి సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు, చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు అలకుంటా జామున,షాహెదా బేగం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనికి ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శరత్, జిపిఓ సుమన్,ఉ ప సర్పంచ్ తక్కురి శేఖర్, వార్డ్ మెంబర్లు సదుల్ల, అనిల్, అజయ్ మరియు సుంకరి విజయ్, నరేష్, ఆంజనేయులు, రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు

### ఉపాధి హామీ నర్సరీని
# పరిశీలించిన ఎంపీడీవో అనంతరావు

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చి. 5** ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ నర్సరీని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు గురువారం పరిశీలించారు. నర్సరీలో మొక్కల పెంపకం కొరకు సర్పంచ్ ఆరేటి రఘు,పంచాయతీ కార్యదర్శి అరుణాలను అడిగి తెలుసుకున్నారు.నర్సరీలో గ్రామస్తులకు ఉపయోగపడే మొక్కలు పెంచాలని సూచించారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా మొక్కల పెంపకాన్ని నర్సరీలలో మొక్కల పెంపకం నిర్వహించడం జరుగుతుందని దీనిని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు తెలిపారు.



### ఘనంగా
# డబుల్ బెడ్ రూమ్‌లో బోనాల పండుగ జాతర









**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్. 5** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులు బోనాల పండగ జాతరను ఘనంగా నిర్వహించారు. బోనాల పండగ జాతరను పురస్కరించుకొని ఇంటింటికి బోనాలతో డప్పు వాయిద్యాలతో, పోతురాజుల విన్యాసాలతో వేప కొమ్మల నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి ఘనంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. బోనాల జాతర లో మహిళలు పూనకాలతో ఊగిపోయారు. అనంతరం అమ్మవారికి మొక్కులు చెల్లించి నైవేద్యం సమర్పించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసిస్తున్న కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు గొల్ల రాంబాబు,జెగ్గ గంగాదాసు, ఎడపల్లి పెద్ద నడిపి సాయిలు, మోచ్చే సాయిలు,సూకురు రాజయ్య,బెస్త గంగాధర్ ముకుందం,మంగళి దాసు,కమ్మరి గంగాధర్,ఆశమ్మ కృష్ణ,లక్ష్మణ్,మాదరి కమ్మరి నిఖిల్ యూ. అశోక్ నరేష్,తలారి బిక్షపతి,రాజు, కాలనీవాసులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని బోనాల పండగను విజయవంతం చేశారు.

### మొక్కజొన్నల డబ్బులు
# రైతుల ఖాతాలలో వెంటనే వేయాలి
#### - అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో మహా ధర్నా



**గాంధారి మర్చ్ 05(ప్రజాజ్యోతి )** అఖిలపక్షం ఆధ్వర్యంలో గాంధారి మండల కేంద్రంలో గురువారం రోజు మొక్కజొన్న డబ్బులు రైతుల ఖాతాలో వేయాలని భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ.. రైతులు ఆరు కాలం చెమటోడ్చి కష్టపడి పండించిన పంటలను దళారులకు అమ్ముకుంటే మోసపోతామని ప్రభుత్వ కొనుగోలు సెంటర్లలో ప్రభుత్వానికి అమ్ముకుంటే మూడు నెలలు గడుస్తున్నా రైతుల ఖాతాల్లో డబ్బులు వేయకపోవడం సిగ్గుచేటు ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు స్పందించి రైతుల ఖాతాల్లో వెంటనే మొక్కజొన్న డబ్బులను వేయాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా మార్కెడ్ డి ఎం ఫోన్లో స్పందించి వారం రోజుల లోపల రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.వారి హామీ మేరకు ధర్నా విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు సి హెచ్ సాయిబాబా, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు రెడ్డి రాజులు, బిజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మచ్చర్ల శ్రీకాంత్, బిజేపీ పట్టణ అధ్యక్షులుగంగి రమేష్,బిజెపి గాంధారి అధ్యక్షులు మధుసూదన్ రావు,బి ఆర్ ఎస్ పార్టీ నాగ్లూరు గ్రామ అధ్యక్షుడు సాయిలు, పోతంగల్ కిషన్ రావు, మధుసూదన్, శంకర్ రావు, మాధవరావు, విడిసి చైర్మన్ స్వామి, ప్రభాకర్, సుమన్, రాంసింగ్, పలువురు నాయకులు,.తదితరులు పాల్గొన్నారు.

### దళిత ఉద్యోగిపై జరిగిన దాడి ఆ చర్యను
# బిసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు





**దర్పల్లి: మార్చ్ /05 (ప్రజా జ్యోతి )** దర్పల్లి : మండలంలోని హోన్నజీపేట గ్రామములో దళితుడైన ఓ ప్రభుత్వ ఉద్యోగిపై జీవన్ రెడ్డి, వారి కులస్థులు చేసిన దాడిని నిరసిస్తూ గురువారం రాష్ట్ర బిసి, ఎస్సి, ఎస్టీ జేఏసీ తరపున దర్పల్లి సిఐ భిక్షపతి, ఎస్ఐ సామ శ్రీనివాస్ లకు వినతి పత్రము అందించారు. ఈనెల 2వ తేదీన బాధితుడు పాఠశాల ఊధ్యాయుడు గద్దల నరేందర్ తన విధులు ముగించుకొని ఇంటికి ప్రయాణం చేస్తుండగా మార్గ మధ్యలో హోన్నజీపేట గ్రామస్థుడైనా జీవన్ రెడ్డి అనుకోకుండా ప్రమాదవషత్తు చిన్నపాటి ప్రమాదం జరిగింది. దింతో జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులు తీవ్రంగా కొట్టి పరుశపదజాలం వాడుతున్న ఇష్టం వచ్చినట్లు చితకబాధడంతో, బాధితుడు అదే రోజు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికి పోలీసులు ఇప్పటికి నాల్గు రోజులు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని రాష్ట్ర నాయకులు ఆగ్రహం వెక్తం చేశారు. దింతో నేటి రోజు పోలీసు అధికారులకు తాము మెమోరాండం అందించడం జరిగిందని అన్నారు. బాధితునిపై చెయ్యి చేసుకున్న వ్యక్తులపై అట్రాసిటీ, కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. చిన్నపాటి ప్రమాదమనే సాకుతో అగ్రకులస్థులను కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తే జిల్లా వ్యాప్తంగా తమ ఆందోళన తీవ్రం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బి సి, ఎస్ సి, ఎస్ టి, జె ఏ సి రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్, జిల్లా ఇంచార్జ్ మహిపాల్,జిల్లా జేఏసీ నాయకులు బాలయ్య ముదిరాజ్,సుభాష్,మురళి, ఉమేష్, ధర్పల్లి మండల అధ్యక్షులు మహిపాల్,ముఖ్య నాయకులు,ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నారు.

# మార్చ్ 9న కామారెడ్డి కలెక్టరేట్ ముట్టడికి పిలుపు
#### కామారెడ్డి ఎమ్మార్పీఎస్ జిల్లా రుశేగాం భూమయ్య మాదిగ



**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 05 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా. బీర్కూర్ మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద కరపత్రల ఆవిష్కరణ నిర్వహించారు. ఎం ఆర్ పి ఎస్ బాన్సువాడ నియోజకవర్గఇంచార్జ్ అధ్యక్షులు ఆధ్వర్యంలో హలో మాదిగ చలో కామారెడ్డి కార్య క్రమంలో ఎస్సీ సంక్షేమ పథకాలు అమలు కొరకై కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగాం భూమయ్య.మాదిగ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం కు కరపత్రం ఇచ్చారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు చేవెళ్ల డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దళితులకు డా.బి.ఆర్ అంబేద్కర్ అభయా హస్తం పథకం 12,00,000/- లక్షల రూపాయల వరకు ఇస్తామని దళిత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామనిఇంద్రమ్మ ఇల్లు ప్రభుత్వం ఇస్తున్న 5 లక్షలు రూపాయలతో పాటు ఇసుక సిమెంట్ స్టిల్ ఉచితంగా ఇవ్వాలి. దళితుల అసైన్డ్ భూములకు శాశ్వత పట్టాలు ఇచ్చి వారిని ఆదుకుంటామని హామీలు ఇచ్చి తెలంగాణలో మెజార్టీ గా వున్న దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాల ఆరు నెలలు అయినా నేటికీ దళితుల ఉసేత్తకపోవడం మాదిగలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని ఎస్ సి ల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా ఆ శాఖకు కార్పొరేషన్ చైర్మన్ ను నియమించడం యావత్ దళిత జాతిని మోసం చేసినట్లే అవుతుందని కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలకు నిరసనగా ఈనెల 9వ తేదీన కామారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు ఇచ్చి ఈనెల 30వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్కులో జరుగు ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ బంగారు రవి మెక్కా రమేష్ మాదిగ మెక్కా శివరాజ్ మాదిగ బంగారు రవి మాజీ అధ్యక్షులు బస సాయిలు మెక్కా సురేష్ గంగాధర్ మహేష్ విట్టల్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధారిలో 'ప్రగతి ప్రణాళిక'కు శ్రీకారం
#### - నేటి నుండి 10 రోజుల ప్రత్యేక కార్యక్రమాలు



**గాంధారి, మార్చి 05 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం భాగంగా గాంధారి మండలంలో మార్చి 6 నుంచి 15 వరకు 10 రోజులపాటు ప్రత్యేక పారిశుధ్య, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాజేశ్వర్ తెలిపారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాచరణ ప్రణాళికను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు మరియు సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు చేపట్టాల్సిన కార్యక్రమాలను పట్టిక రూపంలో విడుదల చేసినట్లు చెప్పారు.మార్చి 6, 7 తేదీల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మార్కెట్లు, బస్టాండ్ల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మార్చి 8, 9 తేదీల్లో తడి, పొడి చెత్త వందశాతం సేకరణ, పేరుకుపోయిన ఘన వ్యర్థాలు, ఈ-వేస్ట్ తొలగింపు, ప్రకృతి వనాల నిర్వహణ చేపట్టనున్నారు. మార్చి 10, 11 తేదీల్లో మురికి కాలువల పూడికతీత, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఇంకుడు గుంతల ఏర్పాటు, తాగునీటి ట్యాంకుల శుభ్రపరిచే పనులు, క్లోరినేషన్ చేపడతారు. అలాగే ఉపయోగంలో లేని పాత బావులను పూడ్చివేయనున్నారు.మార్చి 12, 13 తేదీల్లో గ్రామ పంచాయతీ ఆస్తుల రిజిస్టర్ నిర్వహణతో పాటు 'డ్రై డే'గా పాటిస్తూ చెరువులు, కుంటల శుభ్రత, దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించనున్నారు. మార్చి 14, 15 తేదీల్లో నర్సరీల నిర్వహణ, వీధి కుక్కల సర్వే, నియంత్రణ కార్యక్రమాలు చేపడతారు. చివరి రోజున పారిశుధ్య కార్మికులను సన్మానించి పనిముట్లు పంపిణీ చేయడంతో పాటు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.సర్పంచులకు ఓరియంటేషన్ కొత్తగా ఎన్నికైన సర్పంచుల కోసం మార్చి 12న జిల్లా స్థాయిలో ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాజేశ్వర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో చేపడుతున్న పనులపై ప్రతిరోజూ నివేదికలు సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజలు కూడా ప్రగతి ప్రణాళికలో భాగస్వాములు కావాలని కోరారు.

### వైభవంగా శ్రీ జగదాంబ దేవి
# సేవలాల్ మహారాజ్ ఆలయ 22వ వార్షికోత్సవం
#### - ఆలయ కమిటీ చైర్మన్ బాద్యా నాయక్ రాథోడ్



**గాంధారి, మార్చి 5 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని భాయాగఢ్ (వెంకటాపూర్) తాండలో వెలసిన శ్రీ జగదాంబ దేవి, శ్రీ సేవలాల్ మహారాజ్ ఆలయ 22వ వార్షికోత్సవాలు మూడు రోజులపాటు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ యన్. బద్యానాయక్ రాథోడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 6 నుంచి 8వ తేదీ వరకు జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. మార్చి 6న తదియ తిథి సందర్భంగా ఉత్సవాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. మార్చి 7న చవితి తిథి నాడు పౌరాదేవి పీఠాధిపతి శ్రీ బాబుసింగ్ మహారాజ్ ఆలయానికి విచ్చేసి భక్తులకు ఆశీర్వచనాలు అందించనున్నట్లు పేర్కొన్నారు.మార్చి 8న రంగపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం 11 గంటలకు మహాభోగ్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా మార్చి 27న శ్రీరామనవమి సందర్భంగా పౌరాగఢ్‌లో శ్రీ సేవలాల్ మహారాజ్ జన్మమహోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే జూలై 29న గురుపౌర్ణమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ తపస్వీ సంత్ జగద్గురు శ్రీరామారావు మహారాజ్ జన్మమహోత్సవ వేడుకలు జరగనున్నట్లు తెలిపారు.ఈ జాతరకు ఉమ్మడి జిల్లా మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు, భజన కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి గురువుల ఆశీర్వాదాలు పొందాలని ఆలయ కమిటీ చైర్మన్ యన్. బద్యానాయక్ రాథోడ్, గ్రామస్థులు కోరారు.

# భిక్కనూర్ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ







**కామారెడ్డి రూరల్ మార్చి 5 ప్రజా జ్యోతి** 04-03-2026 రోజున తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి సుధాకర్ మరియు గౌరవ అధ్యక్షులు దుబ్బాక శంకర్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ మరియు కొంతమంది పేరెంట్స్ భిక్నూర్ బాలుర గురుకుల పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఇందులో ముఖ్యంగా జిల్లా గౌరవ అధ్యక్షులు దుబ్బాక శంకర్ అధ్యక్షులు కొత్త పల్లి సుధాకర్ స్పోక్స్ పర్సన్ బట్టు నరేష్ జాయింట్ సెక్రటరీ సుంకరి రాజు మాట్లాడుతూ స్కూల్ లో పరిసరాల శుభ్రత, మరియు నాణ్యమైన విద్యా, పిల్లల యొక్క క్రమ శిక్షణ, పట్ల కరెక్ట్ వున్నప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయి కి వెళ్లి పాఠశాల కి అక్కడ ఉన్న సిబ్బందికి మంచి పేరు తీసుకువస్తారని మాట్లాడడం జరిగింది.పిల్లలు యొక్క చదువు సరియైన దారిలో లేదు 9 తరగతి పిల్లలు 9 వ టేబుల్ చదివే పరిస్థితి లో లేరు అని టీజీపీఏ జిల్లా టీమ్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. మునుముందు ఇలాంటివి జరగకుండా చూస్తామని ప్రిన్సిపాల్ గారు సిబ్బంది హామీఇవ్వడం జరిగింది..

### రోషిణి చికిత్సకు
# ఎమ్మెల్యే మదన్మోహన్ అండ
#### సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2.50 లక్షల మంజూరు



**గాంధారి, మార్చి 5 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామానికి చెందిన యువతి రావుల రోషిణికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు.రోషిణి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సాధారణ కుటుంబానికి చెందిన ఆమె కుటుంబం ఇప్పటికే వైద్య ఖర్చులతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను ఆశ్రయించారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. దీంతో రోషిణి చికిత్సకు మార్గం సుగమమైంది.ఈ సందర్భంగా రోషిణి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో వెంటనే స్పందిస్తూ అవసరమైన సమయంలో సహాయం అందించడం ఎమ్మెల్యే సేవాభావానికి నిదర్శనమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# చందాపూర్ అంగన్వాడీ భవనానికి నాసిరకం సామాగ్రి

- చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు
- పాత గోడలనుండి తెచ్చిన బెస్మెట్ రాళ్లు వాడుతున్నారని ఆరోపణ
- చిన్నపిల్లలు చదివే పాఠశాల నిర్మాణ నాణ్యతపై అధికారులు దృష్టి సారించాలి





**తొగుట, మార్చి 05 (ప్రజాజ్యోతి):** చందాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడి భవన నిర్మాణంలో నాణ్యతలేని కంకర తో పాటు బెస్మిట్ కు సంబంధించి రాళ్లు పూర్తిగా పాత గోడల నుండి తెచ్చిన రాళ్ళను వాడుతున్నారని తొగుట మండలం చందాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్ ఆరోపించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల గ్రామానికి మంజూరు అయిన అంగన్వాడీ భవన నిర్మాణానికి పాత గోడల నుండి తొలగించిన రాళ్లను ఉపయోగించడం జరుగుతుందని, ఇట్టి విషయాన్ని అధికారులకు, పాలకవర్గానికి కూడా తెలియజేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ భావన నిర్మాణం ఆగడం లేదని, భవన నిర్మాణంలో నాణ్యత లోపిస్తే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. గతంలో తాను సర్పంచ్ గా ఉన్న కాలంలో తాను నూతనంగా ఎన్నికై ఇలాంటి కట్టడాల పైన అవగాహన లేనప్పుడు తొగుట నుండి వచ్చినటువంటి కాంట్రాక్టర్ పబ్బతి శ్రీనివాసరెడ్డి మాకు భవన నిర్మాణాల పట్ల పూర్తిగా అవగాహన లేని విషయాన్ని గ్రహించి అప్పటి ముంపు గ్రామాల నుండి తెచ్చినటువంటి రాళ్లను, ఇటుకలను ఉపయోగించి స్మశాన వాటిక కట్టడం జరిగిందని, ఆది సంవత్సరం తిరగకముందే పాడయిందని, అలాంటి నాణ్యత లోపం జరగకుండా గ్రామానికి మంజూరు అయిన అంగన్వాడి భవనాన్ని నాణ్యతా ప్రమాణాల ప్రకారంగా నిర్మించాలని, పూర్తిగా చిన్న పిల్లలు చదువుకొనే అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులతో పాటు గర్భిణీలు కూడా రావడం జరుగుతుందని, అలాంటి భవనం నాణ్యత లేకుండా కడితే ఏమవుతుందో ఒకసారి ఆలోచన చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిధులు ఈ విధంగా దుర్వినియోగం అవడం చాలా బాధాకరమని, అధికారులు ఇప్పటికైనా పట్టించుకొని, అంగన్వాడీ భవనాన్ని నాణ్యతతో నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## అకాల వర్షంతో
# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- సొసైటీ మాజీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి
- రైతు భరోసా నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి



**తొగుట, మార్చి 05(ప్రజాజ్యోతి):** అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులకు వారం రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందకపోవడం చాలా బాధాకరమని సొసైటీ మాజీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తొగుట మండలంలోని గుడిగందుల గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సొసైటీ మాజీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇకనైనా రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. అకాల వర్షంతో నష్టపోయిన పంటలను అంచనా వేసి వెంటనే రైతులకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. పంట నష్టానికి సంబంధించి ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిద్దిపేట జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో చిన్న చూపు చూస్తుందని ఆరోపించారు. రైతులకు అవసరమైన యూరియాను ఎలాంటి ఆంక్షలు లేకుండా అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పర్శయ్య, భూపాల్ రెడ్డి, చంద్రారెడ్డి, పర్శయ్య, గోపాల్ రెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మాసన్‌పల్లిలో
# వ్యాక్సినేషన్ సెంటర్ ప్రారంభం

- సెంటర్‌ను ప్రారంభించిన సర్పంచ్ పన్యాల ప్రవీణ్ రెడ్డి





**తొగుట, మార్చి 05(ప్రజాజ్యోతి):** తొగుట మండలం పెద్దమాసాన్ పల్లి గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ పన్యాల ప్రవీణ్ రెడ్డి నూతనంగా వ్యాక్సినేషన్ సెంటర్ ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సమీపంలోనే ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ వ్యాక్సినేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ లోనే ఒక గదిని ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామ ప్రజలు అందరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, ప్రభుత్వం అందిస్తున్న టీకాలను, బీపీ, షుగర్ పరీక్షల కోసం వినియోగించుకోవాలని కోరారు. గ్రామంలో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచడానికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిని శ్రీనివాస్, ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశాలు నసియా బేగం, సాజిదా బేగం, అంగన్వాడి టీచర్లు , వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో జనరల్ స్టోర్ దగ్ధం



**మిరుదొడ్డి, మార్చి 5, (ప్రజా జ్యోతి):** మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కాసులాబాద్ గ్రామానికి చెందిన మాదాసు మల్లేశం ధర్మారం గ్రామంలోని పెట్రోల్ బంక్ సమీపంలో జనరల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. ఉదయం అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ జరగడంతో స్టోర్‌లో మంటలు చెలరేగాయి. ఈ విషయం గమనించిన స్థానికులు వెంటనే మల్లేశంకు సమాచారం అందించారు. అనంతరం గ్రామస్తులు కలిసి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే స్టోర్‌లో ఉన్న సరుకులు మంటలకు ఆహుతి కావడంతో భారీ నష్టం జరిగింది. ఈ ఘటనలో సుమారు రూ.1.50 లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధితుడు మాదాసు మల్లేశం వాపోయాడు. ప్రభుత్వపరంగా తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన అధికారులను వేడుకున్నారు.

# పకడ్బందీగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ హైమావతి




**సిద్దిపేట, మార్చి 5, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులకు సూచించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జూమ్ సమావేశంలో ఎంపీడీఓలు, పంచాయతీ రాజ్ ఏఈలు, ఏపీఎంలకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించనుందని, జిల్లాలో ప్రతి శాఖకు కేటాయించిన పనులను నిర్దేశించిన వారాల వారీ షెడ్యూల్ ప్రకారం, 99 రోజుల యాక్షన్ ప్లాన్‌కు అనుగుణంగా సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలైన విద్య, వైద్యం, వనమహోత్సవం, తాగునీటి సరఫరా, సన్నబియ్యం, రైతు భరోసా, మహాలక్ష్మి, గృహలక్ష్మి, 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, హాస్టళ్లలో డైట్ ఛార్జీల పెంపు, పారిశుధ్యం వంటి కార్యక్రమాల గురించి ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వివరాలను ఫ్లెక్సీల రూపంలో ప్రదర్శించాలి అని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొంటూ, రూఫ్ స్థాయిలో ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ సంవత్సరానికి ఎంపిక చేసే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో పూరిగుడిసెల్లో నివసిస్తూ ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ నెలలో ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ పనులను పూర్తి చేస్తూనే ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉంటుందని, ఉపాధి హామీ పథకంలో కూలీల శాతం పెంచేందుకు కృషి చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. మాస్టర్ జనరేట్ సంబంధిత సమస్యలు ఎదురైతే వెంటనే స్పందిస్తూ రోజువారీగా మానిటరింగ్ చేయాలని డీఆర్డీఓ జయదేవ్ ఆర్యను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత శిబిరానికి విద్యార్థిని ఎంపిక



**సిద్ధిపేట అర్బన్ , మార్చి 05 , (ప్రజాజ్యోతి) :** సిద్దిపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ రాత్ల సంగీత జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక కావడం గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. జీవన్ కుమార్ తెలిపారు. కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న రాత్ల సంగీత కర్ణాటక రాష్ట్రంలోని ధార్వాడ్ యూనివర్సిటీలో నిర్వహించనున్న జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. జాతీయ స్థాయిలో జరిగే ఈ శిబిరానికి కళాశాల విద్యార్థిని ఎంపిక కావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్వేత, డాక్టర్ స్రవంతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సువర్ణాదేవి, కిషోర్, హరిప్రసాద్, తిరుపతి తదితరులు కూడా విద్యార్థిని రాత్ల సంగీతను అభినందించారు.

# నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

- జాజుల సరితకు 36 వేల చెక్కు పంపిణి - నాయకులు ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి



**కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 05 :** పైతర గ్రామానికి చెందిన జాజుల సరిత ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అధిక ఖర్చులు అయిన నేపథ్యంలో, నిరుపేదలకు సహాయం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ ఎఫ్ ) నుండి మంజూరైన 36 వేల ఆర్థిక సహాయ చెక్కును నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో మండల కాంగ్రెస్ నాయకుడు ఏల్లుగారి శ్రీనివాసరెడ్డి అందజేశారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. ఆసుపత్రి ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి భూమేష్, వార్డు సభ్యులు దండం నవనీత సురేష్, మిద్దె లక్ష్మీనారాయణ, బట్ట స్వామి, ఆకుల కార్తీకరాజు, సొంగ గణేష్, చిప్ప రాములు, దూదేకుల ఇబ్రహీం, కుమ్మరి శివకుమార్, లబ్ధిదారు భర్త జాజుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు సంగీతం

- పీఎం శ్రీ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ప్రారంభం
- ప్రధానోపాధ్యాయులు సాంబయ్య






**వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చ్ 5** వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి సంగీత వాయిద్యాల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య సార్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు తబల, డోలక్, హార్మోనియం, వైయోలిన్ వంటి సంగీత వాయిద్యాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్య సార్ మాట్లాడుతూ సంగీతం మనసుకు ప్రశాంతతను అందించడమే కాకుండా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంచుతుందని తెలిపారు. అలాగే సంగీత వాయిద్యాలు వాయించడం ద్వారా మనసు-శరీరాల మధ్య సమన్వయం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సంగీత శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు అమూల్యమైన అవకాశమని పేర్కొన్నారు. ఈ సంగీత శిక్షణ తరగతులను నిర్వహించడానికి సంగీత విద్వాంసుడు నవీందర్ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు శిక్షణ అందించారని, ఈ తరగతులు పాఠశాలలో రోజువారీగా నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్యతో పాటు ఉపాధ్యాయులు జయసుధ, చార్లెస్, శ్రీనివాస్, ఖదీర్, పద్మజ, సునీత, రాము, వెంకట్ రెడ్డి, నవనీత, వాణిశ్రీ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవన
# నిర్మాణానికి భూమి పూజ సర్పంచ్ కీర్తన ప్రభాకర్

- ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్



**జహీరాబాద్, మార్చ్ 05(ప్రజా జ్యోతి న్యూస్)** ఝరాసంగం మండలం కప్పాడ్ గ్రమంలో గురువారం గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి ఘనంగా భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కీర్తన ప్రభాకర్, ఉప సర్పంచ్ బీరదర్ లక్ష్మి సురేష్ భూమి పూజా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరై,న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ హన్మంత్ రావు పాటిల్ .ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "మహిళా సంఘాల సభ్యులు తమ సమా వేశాలను, ఇతర కార్యకలాపాలను సొంత భవనంలో నిర్వహించుకోవడం వల్ల వారి ఆర్థిక, సామాజిక సాధికారత మరింత మెరుగుపడుతుంది. గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉంది, ఈ భవనం వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, జహీరాబాద్ ఎంపి సురేష్ శెట్కార్ సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని, ప్రజలందరికి మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేతకి డైరెక్టర్ మల్లప్ప పాటిల్,మాజీ సర్పంచ్ నందప్ప పటేల్, కాంగ్రెస్ నాయకులు సంగ్రామ్ పటేల్ వేణుగోపాల్, డప్పుర్ సంగమేష్,శ్రీకాంత్ రెడ్డి,మారుతి రావు పాటిల్, రాజు స్వామి సుభాష్ బసవరాజ్ పటేల్ సయ్యద్ షకీల్ నావజ్ రెడ్డి, రాఘవేందర్ గోపాల్, సంఘ మేశ్వర్ వార్డు సభ్యులు మొల్ల మౌలానా మంగలి సుధాకర్, మ్యాతరి మహేష్ గ్రామ సంఘం అధ్యక్షురాలు బి.అనిత కార్యదర్శి సూకన్య,వి ఓ ఏ ఖాజా, రాజు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక
# కార్యకలాపాలకు అడ్డాగా 'డబుల్' ఇళ్లు!

- నిరుపేదలకు అందని వైనం.. నిలయంగా మారిన నిర్మాణాలు



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్-వెల్దుర్తి ప్రధాన రహదారి పక్కన నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చాలని నిర్మించిన ఈ భవనాలు.. నేటికీ లబ్ధిదారులకు పంపిణీ చేయకపోవడంతో పాడుబడిపోతున్నాయి. తాజాగా రంగులు అద్ది పునర్నిర్మించినా, పాలకులు మారుతున్నా, పేదలకు మాత్రం ఇళ్ల యోగం పట్టడం లేదు. ఈ క్రమంలో ఈ భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్నాయి. గురువారం నాడు స్థానిక డబుల్ బెడ్రూం భవనాల్లో ఓ యువకుడు, యువతి అనుమానాస్పదంగా కనిపించడం కలకలం రేపింది. వారిద్దరూ భవనం లోపలి నుంచి బయటకు వచ్చి స్కూటీపై నర్సాపూర్ చౌరస్తా వైపు వెళ్లడం స్థానికుల కంట పడింది. నిర్మానుష్యంగా ఉన్న ఈ ప్రాంతంలో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని, అధికారులు స్పందించి వెంటనే ఇళ్లను పంపిణీ చేయడమే కాకుండా, అక్కడ నిఘా పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆర్డీవోను కలిసిన
# రైతు రక్షణ సమితి నేత

- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల చంద్రశేఖర్



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి రామకృష్ణను తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ మిర్యాల గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆయన ఆర్డీవోతో చర్చించారు. క్షేత్రస్థాయిలో సాగు భూముల వద్ద జరుగుతున్న మట్టి అక్రమ తవ్వకాలు, భూ రికార్డుల సమస్యలు మరియు రైతులకు అందాల్సిన ప్రభుత్వ ఫలాల గురించి ఆయన అధికారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆర్డీవో రామకృష్ణను చంద్రశేఖర్ శాలువాతో సత్కరించారు. రైతుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని ఈ సందర్భంగా కోరారు.

## అన్నదాతకు 'వానర' కష్టం
# పంటను పీకేస్తూ బీభత్సం!

- కర్రల పహారాతో రైతు ఆవేదన

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** రైతులకు ప్రకృతి వైపరీత్యాలే కాకుండా, వానరాల బెడద కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. గురువారం నర్సాపూర్-వెల్దుర్తి ప్రధాన రహదారి పక్కన సుమారు 3.5 ఎకరాల్లో



సాగు చేసిన వరి పంటపై వానరాలు దండెత్తాయి. గుంపులు గుంపులుగా వస్తున్న కోతులు చేనులోకి చొరబడి పంటను పీకేస్తూ తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. రైతు కష్టపడి సాగు చేసిన వరి పంట ప్రస్తుతం ఏపుగా పెరిగి దశలో ఉంది. ఈ తరుణంలో వానరాలు పొలాల్లో కలియ తిరుగుతూ మొక్కలను నాశనం చేస్తుండటంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు. ఒకవైపు సాగు పెట్టుబడులు పెరిగి అప్పుల ఊబిలో ఉన్న రైతులకు, ఈ వానరాలు చెలే బీభత్సం అంతా ఇంతా కాదు.

**కర్రలతో కాపలా.. తప్పని తిప్పలు**

రోజురోజుకూ వానరాల బెడద ఎక్కువవుతుండటంతో కోతులకు కాపలా కాయడమే ప్రధాన పనిగా మారింది. పంటను కాపాడుకునేందుకు కాపలాదారులు చేతిలో కర్రలు పట్టుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు పొలాల వెంట పరుగులు తీస్తున్నారు. "ఎన్నిసార్లు తోలినా మళ్లీ వస్తున్నాయి.. పంటను పీకేస్తుంటే ఏం చేయాలో పాలుపోవడం లేదని కాపలాదారులు ఆవేదన వ్యక్తం చేసాడు. అటవీ శాఖ అధికారులు, స్థానిక యంత్రాంగం స్పందించి వానరాలను అడవిలోకి తరలించేందుకు చర్యలు చేపట్టాలని రైతు విన్నవించాడు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మ రెడ్డి
- మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి




**ఉప్పల్ మార్చ్ 5 ప్రజాజ్యోతి :** మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా నెహ్రు నగర్‌లో స్నేహ మహిళా మండలి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి మహిళా మానులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్య, ఉపాధి, స్వయం సాధన ద్వారా మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి. కుటుంబం నుండి దేశ స్థాయి వరకు మహిళల నాయకత్వం అవసరం.ఆత్మవిశ్వాసం, సంకల్పం ఉంటే మహిళలు ఏ లక్ష్యాన్నైనా సాధించగలరు. మహిళల సాధికారతే సమాజ పురోగతికి మూలాధారం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలి ప్రతినిధులు గొర్ల మధన జగన్ రాములమ్మ సంతోష సుజాత మాజీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ హమాలీ శ్రీనివాస్ దయాకర్ రెడ్డి స్థానిక నాయకులు నగరం బాబు శేఖర్ జగన్ ఐఓబి బ్యాంకు మేనేజర్ రఘు నాని శ్రీనివాస్ రాంపల్లి మహేందర్ కుంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలే ధ్యేయం

**అభివృద్ధి దిశగా అడుగులు!**




**ఉప్పల్ మార్చ్ 5 ప్రజా జ్యోతి :** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో కొన్ని రోజుల క్రితం నిర్వహించిన 'బస్తీ బాట' కార్యక్రమంలో ఆకారపు అరుణ్ పటేల్ ఇతర అధికారులు పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ పర్యటనలో స్థానిక ప్రజలు తమ ప్రాంతంలోని అధ్వాన్నంగా ఉన్న రోడ్ల సమస్యను అరుణ్ పటేల్ దృష్టికి తీసుకు వచ్చారు. ప్రజల ఇబ్బందులను వెంటనే గుర్తించిన అరుణ్ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందముళ్ళ పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ప్రత్యేక చొరవ చూపి రోడ్డు మంజూరు చేయించారు. వెంక రెడ్డి నగర్ కాలనీలో 1 గవర్నమెంట్ హాస్పిటల్ లైన్ 2 అంజయ్య షాప్ టు చారి హాస్పిటల్ అందులో భాగంగా గురువారం రోడ్డు పనులను అరుణ్ స్వయంగా ప్రారంభించారు. చెప్పిన మాట ప్రకారం సమస్యను పరిష్కరించి, డివిజన్ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న పరమేశ్వర్ రెడ్డి కి అరుణ్ పటేల్ కు కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాగోల్ ఎస్టీపీని సందర్శించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**సహచర ఎమ్మెల్యేలతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్ మార్చ్ 5 ప్రజాజ్యోతి :** మూసీ నదీ పునరుజ్జీవ కార్యక్రమంలో భాగంగా నాగోల్‌లో బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన మురుగునీటిని శుద్ధి చేసే ప్లాంట్‌ను (ఎస్టీపీ) సందర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇతర బీఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యే లతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన వేం నరేందర్ రెడ్డి, నర్సారెడ్డి భూపతి రెడ్డి



**కుత్బుల్లాపూర్ మార్చ్ 5(ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో శాసనసభ సభ్యులు కడియం శ్రీహరి , చింతకుంట విజయరామారావు , రేవూరి ప్రకాష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి రాజ్యసభ ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 5(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ అసెంబ్లీ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ సభ్యుడిగా వెం.నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమానికి హాజరయ్యారు.. .ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి కలిసి శాలువాతో సత్కరించారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న సాగుపై రైతులకు అవగాహన కల్పించిన అధికారులు




**కొడంగల్ మార్చ్ 5 ప్రజా జ్యోతి :** కోడంగల్ మండలము రుద్రారం గ్రామ రైతు వేదికలో మొక్క జొన్న పరిశోధన విభాగం, ఎఆర్ఐ రాజేంద్ర నగర్ వారు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (ర=ఎఖ) మరియు వ్యవసాయ శాఖ వారి సహకారం తో షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జీరో టిల్లేజ్ మొక్కజొన్న సాగు పై రైతులకు అవగాహన కల్పించారు. వర్షాధారంగా మొక్కజొన్న సాగు చేయాలని సూచించారు. నీటి వసతి ఉన్నవారు ప్రత్తి తర్వాత మొక్క జొన్న ను పండించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో 50 మంది రైతులకు సర్పంచ్ ఎల్లప్ప, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ , అధికారులతో కలిసి టార్పాలిన్ లు అందించారు. ఈ కార్యక్రమంలో మొక్కజొన్న పరిశోధన విభాగం హెడ్ ఆర్.సుశీల, శాస్త్రవేత్తలు డా డి.శ్రావణి, డా టి.అనూష, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (TRVK) నుండి విచ్చేసిన శాస్త్రవేత్తలు డా.టి.రాజేశ్వర్ రెడ్డి మరియు డా. మధుశేఖర్, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి ఎన్ శ్రీలత, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీపతి రెడ్డి, ఐస్సాక్ హెరాల్డ్, సుమ, పావని, అశ్విని, పాటుమీదిపల్లి సంతోష్ ,ఆగ్రోస్ డీలర్ వెంకటయ్య మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం పెట్టి చదివితేనే లక్ష్యం నెరవేరుతది





**కొడంగల్ మార్చ్ 5 ప్రజా జ్యోతి :** పదవ తరగతి విద్యార్థులు లక్ష్యం మేరకు బాగా చదివి 100% ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ కడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి తో కలిసి సందర్శించారు. పదవ తరగతి క్లాస్ రూమ్ లోకి వెళ్లి ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు విద్యా ను బోధించారు. ప్రశ్నలు వేసి విద్యార్థులతో జవాబులు చెప్పించారు.పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలు సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. అంతకు ముందు అదే గ్రౌండ్‌లో నిర్మాణం జరుగుతున్న అదనపు గదులను పరిశీలించారు. నిర్మాణ పనులు పూర్తి చేసి అదనపు గదులను వాడుకలోకి తీసుకు రావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం దుద్యాల్ మండలంలో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లను పరిలించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, నిర్మాణంలో ఉన్న ఇండ్లు ఏఏదశలో ఉన్నాయని, ఇప్పటివరకు అన్ని బిల్లులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడిహోసింగ్ ముక్రమ్ బాష, తహసీల్దార్ కిషన్, సర్పంచ్ సంగీత లక్ష్మి, ప్రధాన ఉపాధ్యాయులు మల్లప్ప,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి





**కొడంగల్ మార్చ్ 5 ప్రజా జ్యోతి :** గురువారము వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లోని ఒకటి మరియు రెండ వ అంగన్వాడీ కేంద్రాలను కడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పిల్లలు ఎంత మంది ఉన్నారు, శ్యామ్ మ్యామ్ పిల్లలు ఎంత మంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు, శ్యామ్ మ్యామ్ పిల్లల ఆరోగ్య పరిస్థితి పై ద్రుష్టి సా రించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, హాజరు నమోదు పుస్తకాలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. కలెక్టర్ పిల్లలతో ముచ్చటించి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయం అయినందున పిల్లల తో పాటు కలెక్టర్ భోజనం చేశారు.గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సప్లిమెంటరీ పోషకాహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు .అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, పిల్లల ఆరోగ్యం మరియు శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ అధికారిణి కృష్ణ వేణి, సూపర్వసర్ జయశ్రీ, నిర్మల,అంగన్వాడి టిచర్ లు , సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసిన ఎలిమినేటి నరసింహారెడ్డి

- పట్టుదలతో చదివి పదిలో ఉత్తీర్ణత సాధించాలి
- తుర్కయంజాల్ బిజెపి పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి విద్యార్థులకు పిలుపు




**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 05 (ప్రజాజ్యోతి) :** ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి మొదటి మెట్టు అని ఆ మొదటి మెట్టును అధిగమిస్తే మరిన్ని అద్భుతాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని తుర్కయంజాల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు,యువ నాయకుడు ఎలిమినేటి నరసింహారెడ్డి అన్నారు. గురువారం రాగన్నగూడ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తొర్రూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎలిమినేటి నరసింహారెడ్డి టీం ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు వ్రాయబోయే విద్యార్థులకు పరీక్షలు రాయడానికి కావలసిన ఎగ్జామ్ ప్యాడ్స్, స్టేషనరీ ఐటమ్స్ ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎలిమినేటి నరసింహారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలు రాసే ప్రతి విద్యార్థి పరీక్ష కేంద్రానికి చేరుకునే వరకు మానసికంగా సంసిద్ధంగా ఉండాలన్నారు. ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు, దేవాలయం లాంటి పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ప్రతి విద్యార్థికి తన వంతు ఉడతా భక్తిగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని లక్ష్యంతో ఈ ప్రోత్సాహక బహుమతులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాగన్నగూడ, తొర్రూర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓబిసి చైర్మన్ అనిల్ కుమార్ యాదవ్ ఘన స్వాగతం పలికిన అందేలా కుమార్ యాదవ్




**శేరిలింగంపల్లి,మార్చ్ 05 (ప్రజాజ్యోతి) :** ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ అనిల్ కుమార్ యాదవ్, ఓబిసి నేషనల్ జనరల్ సెక్రెటరీ అరుణ్ కేతన్ తెలంగాణ రాష్ట్ర ఓబీసీల సమస్యల గురించి తెలుసుకోవటానికి పర్యటనకు వచ్చిన జాతీయ నేతలను విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ అందేలా కుమార్ యాదవ్ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ బృందం. నేషనల్ ఓబీసీ చైర్మన్ అనిల్ కుమార్ యాదవ్ తెలంగాణ రాష్ట్రంలో ఓబీసీల సమస్యలు సామాజిక న్యాయ పరిశీలన కోసం ప్రధాన కార్యదర్శి,కన్వీనర్ తో సహా రావడం జరిగింది. కాంగ్రెస్ యువత రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుమార్ యాదవ్ తో పాటు మిత్ర బృందం విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించడం జరిగింది. 42% బీసీలకు రిజర్వేషన్, బీసీలకు సామాజిక న్యాయం విద్య ఇతరత్రా సంక్షేమ పథకాలు పరిశీలించటానికి రావడం జరిగింది.ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రితో పాటు ఓబీసీ మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ ఇతర పరిపాలన విభాగంలో అందరినీ కలిసి అధ్యయనం చేయటానికి రావడం జరిగింది. అనిల్ కుమార్ యాదవ్ సర్పంచ్ ఎలక్షన్ లోను మున్సిపల్ ఎన్నికల్లోను 50 శాతం కంటే ఎక్కువ సీట్లు కాంగ్రెస్ ఓబీసీలు గెలుచుకోవడం సంతోషం వ్యక్తపరుస్తూ యువత మహిళలు కాంగ్రెస్ పార్టీకి మరింత బలోపేతమై పనిచేయాలని కుమార్ యాదవ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి ఓబిసి నేషనల్ యూత్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ నేషనల్ కన్వీనర్,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య వ్యవస్థపై ప్రత్యేక ప్రణాళిక

**కార్మికులకు సూచనలు చేస్తున్న గ్రామ సర్పంచ్ నర్సమ్మ**



**తాండూరు మార్చ్ 5 ప్రజా జ్యోతి :** గ్రామంలోని అన్ని వార్డులలో పారిశుద్ధ్య వ్యవస్థ పై ప్రత్యేక ప్రణాళిక చేశామని గ్రామ సర్పంచ్ మాల నర్సమ్మ చెప్పారు. గురువారం రోజు పారిశుద్ధ్యపు పనులలో భాగంగా మురుగు కాలువలు శుభ్రం చేయడం, పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామములోని అన్ని వార్డులలో కూడా ఎప్పటికప్పుడు రోడ్ల పైన చెత్త తొలగించడంతోపాటు మురుగు కాలువలను శుభ్రపరచాలని సూచించారు. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పైన కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కార్మికులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, స్థానిక యువ నాయకుడు వెంకటేష్,వార్డు సభ్యులు సారిక, సరస్వతి, రాములు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నాణ్యమైన బోధన అవసరం

**మండల విద్యాధికారి యం.అంజయ్య పాఠశాలల పరిశీలన**



**పరిగి, మార్చి 05 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, బోధన ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా మండల విద్యాధికారి యం. అంజయ్య పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమికొన్నత పాఠశాలలు కండ్లపూర్, ఖుదావంద్ పూర్, అలాగే ప్రాథమిక పాఠశాలలు రావులపల్లి, జాఫర్‌పల్లి పాఠశాలలలో విద్యా బోధన, హాజరు పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే ప్రతి విద్యార్థికి నాణ్యమైన బోధన అందాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు పాఠశాల సమయంలో ఖచ్చితమైన సమయపాలన పాటించాలని సూచించారు. పాఠ్యాంశాల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక శ్రద్ధతో వారికి అదనపు బోధన అందించి పురోగతి సాధించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. అదేవిధంగా ఖుదావంద్ పూర్ ప్రాథమి కొన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించిన ఆయన, విద్యార్థులకు పరిశుభ్రమైన, రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలన్నారు. భోజన వడ్డనలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భనలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు కొలన్ హన్మంత్ రెడ్డి ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ మార్చ్ 5 (ప్రజాజ్యోతి) :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మరియు నల్లమల్లి ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఈ నెల 18-03-2026, బుధవారం నాడు ప్రగతి నగర్‌లోని శ్రీకృష్ణ గార్డెన్స్ ఏసీ ఫంక్షన్ హాల్లో జరగనున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా కోరుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి (వాసవి క్లబ్ జోనల్ చైర్పర్సన్ ఒ ట్రస్ట్ ఫౌండర్ చైర్పర్సన్), దేవరశెట్టి స్రవంతి, రాధిక, అనంతలక్ష్మి (ప్రోగ్రాం కోఆర్డినేటర్స్), వాసవి క్లబ్ సమైక్యశక్తి ప్రగతి నగర్ అధ్యక్షులు ఉప్పల వినయ్, జనరల్ సెక్రటరీ పోలా వెంకట్, వాసవి క్లబ్ వనిత సమైక్యశక్తి అధ్యక్షురాలు పోలా సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ రవీంద్రభారతిలో గూడెం అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు నారీ కీర్తి అవార్డు ప్రదానం

ముస్తాబాద్, మార్చి 5( ప్రజా జ్యోతి ): అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2026 సందర్భంగా తెలంగాణ భాషా సంస్కృతి సౌజన్యంతో విశ్వ సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతి లో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో




సమాజ సేవలో విశిష్ట కృషి చేస్తున్న గూడెం అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌కు ప్రతిష్టాత్మకమైన "నారీ కీర్తి అవార్డు"ను ప్రదానం చేశారు. మహిళా సాధికారత, సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక అభివృద్ధి రంగాల్లో ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ అవార్డు అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖులు, సాహితీవేత్తలు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని మహిళల సేవలను కొనియాడారు. ఈ అవార్డు ప్రదానం ద్వారా గూడెం అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సేవలకు మరింత ప్రోత్సాహం లభించింది.

# రోడ్లు ఇలా.. వెళ్లేదేలా?



శంకరపట్నం, మార్చి5( ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో గుడాటిపల్లి,గ్రామం నుండి మెట్పల్లి వెళ్లే దారి ఎన్నో ప్రమాదాలు అయ్యే అందుకు ఆస్కారంగా మారిందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ దారి చాలాచోట్ల ధ్వంసం అయింది గత సంవత్సరం భారీ వర్షాలు కురవడం వల్ల ఈ దారి అప్పటినుంచి ఇప్పటివరకు ఎలాంటి మరమతలు చేయలేదు. ఎదురెదురుగా వాహనాలు వస్తే రాత్రి సమయంలో ఈ దారి గుంట కొత్తవారు ప్రయాణిస్తే ప్రమాదాలు జరుగుతాయి ఇకనైనా అధికారులు స్పందించి మరమ్మత్తులకు కనీసం మట్టి అయినా పోసి ప్రయాణికులకు ఎలాంటి ఆటంకం లేకుండా దారిని సరిచేయాలని కోరారు.

# బదనకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

ముస్తాబాద్, మార్చ్ 5 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండలంలోని బదనకల్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణ నాణ్యత, పనుల పురోగతి తదితర అంశాలను సమీక్షించి సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, వార్డ్ మెంబర్ తుపాకుల శ్రీను, పద్మ గౌడ్, కార్యదర్శి నవ్య మేడం,



వార్డ్ మెంబర్ శరత్ గారు పాల్గొన్నారు. గ్రామంలో పేదల గృహ స్వప్నం సాకారం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి నగదు, కానుకలు అందజేసిన 3వ వార్డు కౌన్సిలర్

చొప్పదండి, మార్చి 5 (ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణం 3వ వార్డులో ఆడబిడ్డ పెళ్లికి గురువారం మూడో వార్డు కౌన్సిలర్ చిల్ల అర్చన శ్రావణ్ కుమార్ నగదు,



కానుకలు అందజేశారు. మూడో వార్డు ప్రజలకు వార్డు పరిధిలో జరిగే ప్రతి ఆడబిడ్డ పెళ్లికి 3000 రూపాయల నగదు, పట్టు వస్త్రాలు కానుకగా అందజేస్తామని గత ఎన్నికలలో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం గురువారం గోరంటల తిరుపతి- సుజాత కూతురి పెళ్లి సందర్భంగా రూ.3000, పట్టు వస్త్రాలు అందజేశారు. ప్రజల ఆనందంలోభాగస్వాములవుతూ, ముఖ్యంగా సాధారణ కుటుంబాలకు కొంత ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం తమ బాధ్యతగా భావిస్తూ, భవిష్యత్తులో కూడా 3వ వార్డు అభివృద్ధి , ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు.ప్రజల ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ ఉండాలని అర్చన శ్రవణ్ కుమార్ ఆకాంక్షించారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, మార్చి 5 (ప్రజాజ్యోతి ): ఈనెల 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు జిల్లాలో చేపట్టనున్న "ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక" కార్యక్రమ నిర్వహణకు జిల్లాలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై గురువారం కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు దశల్లో 99 రోజులపాటు "ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక" కార్యక్రమ నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సంసిద్ధం కావాలన్నారు. శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ప్రణాళిక సిద్ధం



చేయాలన్నారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించాలని తెలిపారు. ఏప్రిల్ 16న మండల స్థాయి, మే 2న నియోజకవర్గ స్థాయి, మే 22న జిల్లాస్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ సభల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేకూరుస్తున్న లబ్ధి, వివిధ పథకాల గురించి వివరించాలని తెలిపారు. శాఖల వారీగా 10 వారాలపాటు అమలు చేసే ప్రత్యేక కార్యాచరణను పరిశీలించి పలు సూచనలు చేశారు. శాఖల వారీగా 10 రకాల అంశాలతో 99 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి ప్రణాళిక శాఖ నోడల్ గా వ్యవహరిస్తుందని తెలిపారు.

గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైల్ క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్–అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత- మత్తు పదార్థాల నిర్మూలన, రైతు సంక్షేమం- వ్యవసాయం, విద్య, యువత- క్రీడలు, మహిళలు పర్యావరణం అంశాల్లో నిర్వహించిన కార్యక్రమాలపై యాక్షన్ ప్లాన్ ను పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ముఖ్య ప్రణాళిక అధికారి రామ్ దత్తారెడ్డి, జడ్పీ సీఈవో శ్రీనివాస్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

## మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ కార్పొరేషన్ , మార్చి 5 (ప్రజాజ్యోతి ) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని డివిజన్ల వారీగా




ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ విజయవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ సూచించారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం గురువారం కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో జరిగింది. నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో పారిశుధ్యం, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఎస్టాబ్లిష్‌మెంట్, బర్త్ & డెత్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. నగరంలోని 66 డివిజన్లలో ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా మార్చి 6 నుంచి 15 వరకు మొదటి పది రోజుల కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగానిర్వహించనున్నట్లు వెల్లడించారు.మొదటి పది రోజుల పాటు ప్రతి రోజు ఐదు డివిజన్లలో యుద్ధప్రాతిపదికన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. మార్చి 6న మొదటగా 1, 2 డివిజన్ల పరిధిలోని హనుమాన్ నగర్, చంద్రపురి కాలనీలలో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు కార్యాలయ ఆవరణలో పారిశుధ్య పనులు చేపట్టి అన్ని విభాగాల చాంబర్లు, పరిసర ప్రాంతాలను శుభ్రపరచనున్నట్లు తెలిపారు.

అలాగే మొదటి పది రోజుల్లో విభాగాల వారీగా పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.

డివిజన్ల వారీగా పారిశుధ్య పనులతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీల శుభ్రపరిచే పనులు, ఖాళీ స్థలాల శుభ్రత, డిబ్రీస్ మరియు భవన నిర్మాణ వ్యర్థాల తొలగింపు, సిల్ట్ తొలగింపు, కలుపు మొక్కల తొలగింపు వంటి పనులను పూర్తిచేయాలని సూచించారు.ఇంజనీరింగ్ విభాగం ద్వారా నీటి సరఫరా లీకేజీలను గుర్తించి అరికట్టడం, పార్కులను శుభ్రపరచడం, ఓపెన్ జిమ్‌ల మరమ్మతులు చేయడం, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అవసరమైన చోట కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేసి నగర వ్యాప్తంగా అన్ని లైట్లు వెలిగేలా చూడాలని సూచించారు. అలాగే చిన్న చిన్న అభివృద్ధి పనులకు నామినేషన్ పద్ధతిలో నిధులు కేటాయించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



టౌన్ ప్లానింగ్ అధికారులు భవన నిర్మాణ అనుమతులు, ఇతర పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

కార్పొరేటర్లు, ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మేయర్ పిలుపునిచ్చారు.మరోవైపు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక ద్వారా అధికారులు, సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. పారిశుధ్యం, నీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్కరించాలని సూచించారు. బర్త్ & డెత్, ప్రాపర్టీ అసెస్మెంట్, ట్రేడ్ లైసెన్స్, హౌస్ పర్మిషన్స్, ట్యాప్ కనెక్షన్లు, మ్యూటేషన్ తదితర దరఖాస్తులతో పాటు ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు.

కార్యాలయాల్లో చాంబర్లు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

అనంతరం డివిజన్ల వారీగా పారిశుధ్యం, ఇంజనీరింగ్ పనులను పెద్ద ఎత్తున చేపట్టి ప్రజా సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

జవాన్లు, ఎస్సైలు, సూపర్వైజర్లు పారిశుధ్య పనులు మెరుగ్గా నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ వేణు మాధవ్‌తో పాటు పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

## అరెస్టు చేయకపోతే కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

పెద్దపల్లి ప్రతినిధి , (ప్రజా జ్యోతి), మార్చి 05:: ప్రజలకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని కోట్ల రూపాయల్లో



దోచుకున్న సీఎంఆర్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేయాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. మంథని నియోజకవర్గంలో నిర్వహించిన దళిత సమావేశంలో వారు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు గద్దల శంకర్, మంథని డివిజన్ దళిత అధ్యక్షుడు ఊట్ల శ్రీను మాట్లాడుతూ పేదలకు అందాల్సిన బియ్యాన్ని కొంతమంది మిల్లర్లు కోట్ల రూపాయలుగా దోచుకుని నిర్భయంగా ఊర్లలో తిరుగుతున్నారని ఆరోపించారు. పేదవాడు చిన్న తప్పు చేసినా పీడీ యాక్ట్ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని, కానీ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్న వారిపై మాత్రం అదే చట్టాన్ని అమలు చేయకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. చట్టం అందరికీ సమానమైతే ఈ మిల్లర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రజాధనాన్ని దోచుకున్న వారిని ఎవరు కాపాడుతున్నారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. వెంటనే మిల్లర్లను అరెస్టు చేసి జైలుకు పంపాలని, లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మంథని డివిజన్ దళిత నాయకులు పొన్నగంటి రాజనర్సు, అవునూరి రాజలింగు, దాసరి రామస్వామి, పుల్లూరి తిరుపతి, అగ్గిమల్లె కొమరయ్య, బూడిది సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 05:: ప్రజలకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని కోట్ల రూపాయల్లో దోచుకున్న సీఎంఆర్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేయాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. మంథని నియోజకవర్గంలో నిర్వహించిన దళిత సమావేశంలో వారు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు గద్దల శంకర్, మంథని డివిజన్ దళిత అధ్యక్షుడు ఊట్ల శ్రీను మాట్లాడుతూ పేదలకు అందాల్సిన బియ్యాన్ని కొంతమంది మిల్లర్లు కోట్ల రూపాయలుగా దోచుకుని నిర్భయంగా ఊర్లలో తిరుగుతున్నారని ఆరోపించారు. పేదవాడు చిన్న తప్పు చేసినా పీడీ యాక్ట్ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని, కానీ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్న వారిపై మాత్రం అదే చట్టాన్ని అమలు చేయకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. చట్టం అందరికీ సమానమైతే ఈ మిల్లర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రజాధనాన్ని దోచుకున్న వారిని ఎవరు కాపాడుతున్నారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. వెంటనే మిల్లర్లను అరెస్టు చేసి జైలుకు పంపాలని, లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మంథని డివిజన్ దళిత నాయకులు పొన్నగంటి రాజనర్సు, అవునూరి రాజలింగు, దాసరి రామస్వామి, పుల్లూరి తిరుపతి, అగ్గిమల్లె కొమరయ్య, బూడిది సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

## బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులు

కరీంనగర్ టౌన్, మార్చి 5 (ప్రజాజ్యోతి ) స్థానిక అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో విశిష్ట ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ సిల్వర్ జోన్ ఫౌండేషన్ నిర్వహించిన ఈ ఒలంపియాడ్‌లో పాఠశాల విద్యార్థులు బంగారు,




రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు.

ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీష్ భాష ద్వారా కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెరుగుతాయని, సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందేందుకు అవి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రతి విద్యార్థికి అత్యంత అవసరమని, వాటి ద్వారా మంచి అవకాశాలను సాధించి ఉన్నతమైన జీవితాన్ని గడపగలరని తెలిపారు.

విద్యార్థులు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించేందుకు కృషి చేయాలని, కఠోర సాధనతో ధారాళంగా మాట్లాడే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విషయాలపై సమగ్ర అవగాహనతో ముందంజలో నిలవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ఒలంపియాడ్‌లో పతకాలు సాధించిన విద్యార్థు

ఏ. శ్రీయాన్ రెడ్డి (రజత పతకం),
వి. వేదవిహార్ (బంగారు పతకం), జి. విశాల్ (కాంస్య పతకం)6వ తరగతి: కే. సుకృత (బంగారు పతకం)
7వ తరగతి: ఏం. లిఖిత్ (రజత పతకం), బి. తన్మయి (బంగారు పతకం), పి. సుశ్రిత్ (కాంస్య పతకం)
8వ తరగతి: ఏం. విగ్నేష్ చంద్ర (బంగారు పతకం), ఎల్. అక్షయ (రజత పతకం)9వ తరగతి: ఏ. యాష్ చంద్ర (కాంస్య పతకం), సిహెచ్. శ్రీహిత (రజత పతకం), టి. అమిత్ విక్రమ్ (బంగారు పతకం).

విజేత విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందజేసి అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద గృహప్రవేశం ఘనంగా

ముస్తాబాద్, మార్చి 5 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాంరెడ్డిపల్లె గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద సంపంగి మమత–శ్రీనివాస్ తమ నూతన గృహాన్ని నిర్మించుకొని గృహప్రవేశం కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి హాజరై, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు గృహనిర్మాణం ద్వారా స్థిరమైన నివాస సౌకర్యం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని నూతన గృహ యజమానులకు అభినందనలు తెలియజేశారు.

## బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో గుర్తుతెలియని మృతదేహం

రాయపర్తి, మార్చి 5,ప్రజా జ్యోతి:
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం అయింది.రిజర్వాయర్ లో చేపలు పెట్టే జాలర్లకు మృతి దేహం కన పడటంతో పోలీసులకు సమాచారం అందించారు. రిజర్వాయర్ లో నీటి ప్రవాహం తగ్గడంతో మృతి దేహం ఒడ్డుకు కొట్టుకు వచ్చింది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05,ప్రజా జ్యోతి
సూర్యతేజ ఏజెన్సీ ద్వారా సారంగాపూర్ మండల్, శ్రీ మహా అడెల్లి పోచమ్మ దేవాలయం లో 4 స్లీపర్స్ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు సూర్యతేజ ఏజెన్సీ ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఈ నెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.నిర్మల్ జిల్లా వాసులై ఉండాలని తెలిపారు.ఆధార్ కార్డ్, 2 పాస్ ఫోటో సైజు ఫోటోలు, బ్యాంక్ అకౌంటు జిరాక్స్ ,నివాస దృవీకరణ పత్రం తీసుకొని సూర్యతేజ ఏజెన్సీ ఇంటి నెంబర్ 7-1-47,పంజేష గల్లీ,నిర్మల్ ఆఫీసులో సమర్పించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకోసం 70757 50757, 7288876676 అనిల్ ను సంప్రదించాలని తెలిపారు. ఇట్టి ఉద్యోగ ప్రకటనలో సవరణలు లేదా రద్దు పరిచేందుకు సూర్యతేజ ఏజెన్సీ కి సంపూర్ణ అధికారం ఉంది అని తెలిపారు.

## అమెరికా మరో దుస్సాహసం

మొదటిపేజీ తరువాయి..
మినిట్‌మ్యాన్-3 ను విజయవంతంగా ప్రయోగించింది. ఈ పరీక్షను అమెరికా సాధారణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిందని అధికారులు వెల్లడించారు. ఈ క్షిపణి పరీక్ష సాంటా బార్బరా సమీపంలోని వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి నిర్వహించారు. ఈ ప్రయోగంలో నిరాయుధ రాకెట్‌ను ఉపయోగించినట్లు అమెరికా అధికారులు తెలిపారు. ప్రయోగించిన క్షిపణి పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న మార్షల్ ఐస్ ల్యాండ్ సమీపంలోని లక్ష్యాన్ని కచ్చితంగా తాకినట్లు అమెరికా స్పేస్ ఫోర్స్ వెల్లడించింది. మినిట్‌మ్యాన్-3 క్షిపణి అమెరికా రక్షణ వ్యవస్థలో కీలక భాగమని అధికారులు తెలిపారు. ఈ క్షిపణి అణు వార్‌హెడ్‌లను మోసుకెళ్లగల సామర్థ్యం కలిగి ఉంటుంది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో హిరోషిమాపై పడేసిన



అణుబాంబుల కంటే 20 రెట్లు శక్తివంతమైన వార్‌హెడ్‌లను మోయగల క్షిపణి అని అధికారులు చెబుతున్నారు. అమెరికా ఎయిర్‌ఫోర్స్ ప్రకారం.. ఈ పరీక్ష పూర్తిగా రక్షణాత్మక ప్రయోజనాల కోసం నిర్వహించిందని అధికారులు తెలిపారు. క్షిపణి వ్యవస్థ కచ్చితత్వం, ప్రభావం, సిద్ధంగా ఉండే చర్యలను పరీక్షించడం ప్రధాన లక్ష్యమని అధికారులు వివరించారు. అలాగే వివిధ మిషన్ ప్రొఫైల్స్ ద్వారా మినిట్‌మ్యాన్-3 వ్యవస్థ పనితీరును మెరుగుపరచడానికి ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమెరికా భూమి ఆధారిత అణు దాడి వ్యవస్థ సిద్ధతను నిర్ధారించుకోవడమే ఈ పరీక్ష ముఖ్య ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రతా పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో రక్షణ వ్యవస్థలు ఎప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల అమెరికా, ఇజ్రాయెల్‌లు కలిసి ఇరాన్‌పై దాడులు చేసిన నేపథ్యంలో ఈ క్షిపణి పరీక్ష జరగడం ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీసింది. అయితే ఈ పరీక్షకు ఆ ఘటనలతో ప్రత్యక్ష సంబంధం లేదని అమెరికా స్పష్టం చేసింది.

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ



మొదటిపేజీ తరువాయి..
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని శుద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారుపల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమేనని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం అని కేటీఆర్ అన్నారు. కెటిఆర్ వెంట మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు ఉన్నారు.

# నితీశ్ కుమార్ సంచలన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..
కోరుకుంటున్నట్టు తెలిపారు. 'రెండు దశాబ్దాలుగా మీరు నన్ను నమ్మి ఎంతో మద్దతిచ్చారు. అంకితభావంతో నా నేను విధుల్ని నిర్వర్తించాను. మీ మద్దతు, నమ్మకం వల్లే బిహార్ అభివృద్ధిలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. నా పార్లమెంటరీ జీవితం ప్రారంభించినప్పటి నుంచి నా మనసులో ఓ కోరిక ఉంది. రాష్ట్ర స్థాయిలో రెండు చట్టసభలతో పాటు పార్లమెంట్‌లోని ఉభయ



సభలకు ప్రాతినిధ్యం వహించాలనుకున్నాను. అందుకే త్వరలో జరగనున్న ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిగా నా ప్రయాణాన్ని ప్రారంభించాలి అనుకుంటున్నాను. నూతన బాధ్యతలు చేపట్టాక కూడా బిహార్‌తో నా బంధం ఇలాగే కొనసాగుతుందని హామీ ఇస్తున్నాను. కొత్త ప్రభుత్వానికి నా పూర్తి మద్దతు అందిస్తాను' అని నితీశ్ కుమార ÷-ఎక్స్‌లో రాసుకొచ్చారు . నితీశ్ తాజా ప్రకటనతో.. బిహార్‌కు నూతన ముఖ్యమంత్రి ఎన్నిక అనివార్యం కానుంది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతకే సీఎం పదవీ బాధ్యతలు దక్కవచ్చని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు బీజేపీ ఆశావహులు సీఎం కుర్చీ కోసం పోటీపడుతున్నారు. ఆ జాబితాలో ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా, రాష్ట్ర మంత్రి దిలీప్ జాయస్వాల్, దిఘా ఎమ్మెల్యే సంజీవ్ చౌరాసియా వంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ కూడా సీఎం రేసులో ఉన్నట్టు తెలుస్తోంది. బిహార్‌లో గతేడాది నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా.. బీజేపీ, జేడీయూ కూటమి తరఫున నితీశ్ కుమార్ రికార్డ్ స్థాయిలో పదోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించారు. అయితే.. దేశ వ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు మార్చి 16న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాజ్యసభకు వెళ్లేందుకు ఆయన నామినేషన్ వేయనున్నట్లు సమాచారం. నితీశ్ కుమార్ గురువారం రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యదర్శి ఖ్యాతి సింగ్ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమక్షంలో జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ నామినేషన్ పేపర్లను అందజేశారు. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసినట్లు నితీశ్ తన ఎక్స్‌లో వెల్లడించారు. ఈ కార్యక్రమం కోసం అమిత్ షా పాట్నాకు వచ్చారు. ఆయనకు సిఎం నితీశ్ స్వాగతం పలికారు. బీహార్‌కు అత్యధిక కాలం సీఎంగా బాధ్యతలు నిర్వర్తించిన వ్యక్తిగా నితీశ్ రికార్డు క్రియేట్ చేశారు. అయితే రాజ్యసభలో సభ్యుడు కావాలన్న కాంక్ష ఉన్నట్లు ఆయన తెలిపారు. నితిశ్ తన అభిప్రాయాన్ని ఎక్స్‌లో వ్యక్తం చేశారు. బీహార్ రాజకీయాల్లో పెను మార్పులు జరగనున్నట్లు ఆయన చెప్పారు. నితీశ్ తప్పుకోవడంతో.. బీహార్‌కు బీజేపీ అభ్యర్థి సీఎం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక నితీశ్ కుమారుడు నిషాంత్.. డిప్యూటీ సీఎం బాధ్యతలు చేపట్టే ఛాన్సు ఉన్నది. రెండు దశాబ్దాల పాటు తనపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఉంచారని, దీని ఆధారంగానే బీహార్‌కు సేవ చేశానని, మీ నమ్మకం, మద్దతుతోనే బీహార్‌ను కొత్త అభివృద్ధి కోణం వైపు తీసుకెళ్లినట్లు చెప్పారు. తనపై నమ్మకాన్ని ఉంచి సపోర్టు ఇచ్చినందుకు గతంలో అనేక సార్లు కృతజ్ఞలు చెప్పినట్లు నితీశ్ పేర్కొన్నారు. తన రాజకీయ ప్రస్థానం మొదలైన నాటి నుంచి.. బీహార్ అసెంబ్లీ, మండలితో పాటు.. పార్లమెంట్ ఉభయసభల్లోనూ సభ్యుడిని కావాలన్న కాంక్ష ఉండేదని చెప్పారు. ఆ కోరికతోనే రాజ్యసభ సభ్యుడిని అయ్యే సందర్భం వచ్చిందన్నారు. భవిష్యత్తులో మీతో ఇదే రకమైన రిలేషన్ కొనసాగుతుందన్నారు. కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. బీహార్ సీఎం పోస్టు రేసులో నిత్యానంద్ రాయ్‌తో సమ్రాట్ చౌదరీ ముందు వరుసలో ఉన్నట్లు తెలుస్తోంది.

## రాజ్యసభ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..
అగ్రనేతలు సోనియా, రాహుల్, కేసీ వేణుగోపాల్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సంబంధాలుండే నరేందర్‌రెడ్డి పేరుపై ఎవరి నుంచీ అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో అధిష్ఠానం కూడా చివరకు సీఎం మాటకే



ప్రాధాన్యం ఇచ్చింది.

రాజ్యసభ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వేం నరేందర్‌రెడ్డి చెప్పారు. పస్తుతం సిటింగ్ ఎంపీగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ పేరును కాంగ్రెస్ ఎంపిక చేయగా ఆయన బుధవారం సాయంత్రమే హైదరాబాద్ వచ్చారు. రెండో స్థానానికి అభ్యర్థి ఎవరనే దానిపై రాత్రి వరకు చర్చలు, సంప్రదింపుల తర్వాత వేం నరేందర్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. ఈయనకు రాజ్యసభ అభ్యర్థిత్వం ఖరారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టిగా కోరడం, అందరితో సన్నిహిత

ఒకవేళ బీఆర్ఎస్ తన అభ్యర్థిని రంగంలోకి దింపితే రెండో స్థానానికి పోటీ అనివార్యమవుతుంది. ఆ పార్టీ పోటీలో లేకుంటే రెండు స్థానాలను కాంగ్రెస్ ఏకగ్రీవంగా దక్కించుకుంటుంది. మొదటి స్థానానికి అభిషేక్ సింఘ్వీ ఎన్నికకు ఎలాంటి సమస్య లేదు. రెండో స్థానానికి అవసరమైన మెజార్టీ కాంగ్రెస్‌కు లేదు. ఎంఐఎంపై ఆధారపడాల్సి ఉంటుంది. పోటీ లేకుంటే ఎన్నిక ఏకగ్రీవమవుతుంది. అయితే ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది.

### ముగిసిన రాజ్యసభ నామినేషన్లు

మొదటిపేజీ తరువాయి..
ముగిసింది. నామినేషన్లు ముగ్గురు వేసినా, ఇండిపెండెంట్‌గా వేసిన సాయి అనే వ్యక్తి నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంది. పదిమంది ఎమ్మెల్యేల సంతకాలు చేయాల్సి ఉన్నా, అతను కేవలం నామినేషన్ వేశారు. దీంతో స్క్రూటినీలో చెల్లుబాటు కాదు. ఈ కారణంగా ఇద్దరి ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ తరఫున తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. సింఘ్వీ.. మూడు సెట్‌ల నామినేషన్లు దాఖలు చేయగా.. వేం నరేందర్ రెడ్డి నాలుగు సెట్‌లు, ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి.. ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి నామినేషన్ దాఖలు చేశారు.

## ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు మోడీ ఫోన్

మొదటిపేజీ తరువాయి..
ఎక్స్‌లో మోడీ పేర్కొన్నారు. గత ఐదు రోజులుగా పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ హతమయ్యాడు. అనంతరం ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్, అమెరికా మద్దతు గల గల్ఫ్ దేశాలపై విరుచుకుపడింది. గల్ఫ్ దేశాల్లో భారీగా ఆస్తులు ధ్వంసమయ్యాయి. దీంతో గల్ఫ్ దేశాధినేతలకు మోడీ ఫోన్ చేసి ఖండించారు. తాజాగా ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు ఫోన్ చేసి యుద్ధం ముగింపునకు దౌత్యం నిర్వహించాలని కోరారు. 'ఈ రోజు నా స్నేహితుడు అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో మాట్లాడాను. పశ్చిమాసియా పరిస్థితి, చర్చలు, దౌత్యానికి సంబంధించి మా ఉమ్మడి ఆందోళనలను చర్చించాం. శాంతి, స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించడానికి మేము దగ్గరగా పాల్గొనడం, ప్రయత్నాలను సమన్వయం చేయడం కొనసాగిస్తాం.' అని రాసుకొచ్చారు. పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ఈ సంభాషణ జరిగిందని.. ప్రపంచ నాయకులు సంయమనం, దౌత్యపరమైన చర్చలకు మోడీ పిలుపునిచ్చారు. గత నెల 28న ఇరాన్ అధ్యక్ష భవనంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేశాయి. దీంతో ఖమేనీ సహా కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు చనిపోయారు. అనంతరం ఇరాన్ కూడా ప్రతీకారంగా దాడులకు దిగింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ ప్రాంతంలో 23 వేల మంది భారతీయులు చిక్కుకుపోయినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్, అమెరికా దేశాలు దాడులకు దిగడంతో మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసి వేసింది. ఆ జలాల్లో ప్రయాణించే నౌకలపై దాడులు తప్పవని హెచ్చరించింది.
దీంతో, ముడి చమురు రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న పలు ఆయిల్ ట్యాంకర్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆయిల్ ట్యాంకర్‌లపై జరిగిన దాడుల్లో కొందరు మరణించారు. వీరిలో ఇద్దరు భారతీయులు ఉన్నట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ఇక భారత్ జెండాలతో ప్రయాణిస్తున్న 36 నౌకలు కూడా అక్కడి జలాల్లో నిలిచిపోయాయి. వీటిల్లో అధిక శాతం ముడి చమురు రవాణా నౌకలేనని తెలుస్తోంది. వీటితో పాటు కొన్ని కమర్షియల్ కార్గో, ఎల్‌పీజీ గ్యాస్‌ను తరలించే నౌకలు కూడా ఉన్నాయి. ఏడు నౌకలను స్వయంగా ప్రభుత్వ రంగ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్నట్టు సమాచారం.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967